ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial — 74003
Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

Regd. A-309

111402

అంధ్రభూమి చందా రేట్లు

	నేరుగా ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
	రు.	రు.	రు.
సంవత్సరానికి	33-00	33-00	40-00
అర సంవత్సరానికి	16-50	17-50	21-00
మూడు నెలలకు	8-25	9-25	11-00
ఒక నెలకు	2-75	—	—

అంధ్రభూమి ప్రకటనరేట్లు

క్యాబాయిల్ 249 సెం.మీ. వరకు సెం.మీ. 1కి	1-60
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు ...	1-20
కంపెనీ, టెండర్లు, కోర్టు నోటీసులు సెం.మీ ...	2-40
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ. ...	1-60

వివరాలకు
అడ్వర్‌టయిజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి"
సికిందరాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి 6 : సంచిక 154 ★ సికిందరాబాద్ 8-3-1966 మంగళవారం ★ 4 పేజీలు : 8 పైసలు

ఆహార కార్పొరేషన్ రద్దుకై అసెంబ్లీలో సభ్యుల సూచన

కేంద్రసంస్థ కారణంగా ధరలు పెరిగినవని వ్యవసాయపద్ధులపై చర్చ సందర్భంలో విమర్శ

హైదరాబాద్, మార్చి 7 (ఎ.ఎన్.ఎస్)

ఆహార కార్పొరేషన్‌ను రద్దు చెయ్యాలని నేడు అసెంబ్లీలో వ్యవసాయ పద్ధులపై చర్చ సందర్భంగా కొందరు సభ్యులు సూచించారు.

ఆహార కార్పొరేషన్‌ను రద్దు చేస్తే ధరలు విపరీతంగా పెరిగినవనీ దానిని రద్దు చెయ్యాలనీ స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న అన్నారు.

రాష్ట్రంలో కామవరిస్థితి ఉన్నట్టు ప్రభుత్వమే వాతావరణాన్ని సృష్టించిందని శ్రీ లచ్చన్న ఆరోపించారు. దొంగ వ్యాపారస్తులను, అక్రమ ఎగుమతిదారులను అదుపులో పెట్టడానికి ఖరీదు లైతులందరిపైన లెవీని విధించినదని ప్రభుత్వాన్ని అయన విమర్శించారు. విశాఖ పట్టణం ప్రజలు కిలో ఒక రూపాయి 60 పైసలకు కొంటున్నారనీ, ప్రభుత్వ విధానాలలో ఏయేఇందుకు కారణమనీ అయన అన్నారు. పంటలు పండినమాట వాస్తవమే అయినప్పటికీ కామాన్ని గురించి ప్రభుత్వం చెబుతున్న దానిలో అత్యుక్తి ఉన్నదని అయన అన్నారు.

ఆహార కార్పొరేషన్ ఏర్పడినతర్వాతనే ధరలు పెరిగినవని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కూడా విమర్శించారు

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వై. బాలకృష్ణారెడ్డి ప్రసంగిస్తూ విద్యుచ్ఛక్తి [illegible] తర్వాతనే వ్యవసాయానికి నీరు ఇవ్వాలని సూచించారు. రాయలసీమ ప్రజలకు కనీసం జొన్న లైనా సక్రమంగా సరఫరా చెయ్యాలని ఆయనకోరారు

ప్రభుత్వం జారీ చేస్తున్న వివిధ ఉత్తర్వులవల్ల పరస్పర పరిస్థితులు నెలకొంటున్నవని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ బాలిరెడ్డి విమర్శించారు. ఆహార కార్పొరేషన్ నివసయంలో శ్రీ లచ్చన్న వ్యక్తిపరచిన అభిప్రాయంతో ఏకీభవిస్తున్నామని ఆయన అన్నారు. సబ్సిడీ బాబులకు హెచ్చు మొత్తాలను కేటాయించాలన్నారు.

రాష్ట్రంలోని అన్ని పట్టణాలలోనూ రేషనింగ్ అమలు జరపాలని ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ టి. కె. ఆర్. శర్మ కోరారు.

జామ పరిస్థితులవల్ల ప్రజలు దొంగ తనాలు, బూటీలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె. చినపప్పనాయుడు అన్నాడు.

ఎరువుల సరఫరాలో లోపాలు ఉన్నవని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వంగా సత్యనారాయణ విమర్శించారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రామస్వామి మాట్లాడుతూ ట్రాక్టర్లకు మోటారు బండ్ల పన్ను విధించరాదని సూచించారు

టోలాయ్ వద్ద సాయుధ నాగాల కేంద్రీకరణపై సైనికదళం దర్యాప్తు

ఇంఫాల్ మార్చి 7 (యు. ఎన్. ఐ)

టోలాయ్ వద్ద నాగా విద్రోహులు కేంద్రీకృతమైనారనే వివయాన్ని పరిశీలించే నిమిత్తం సైనిక దళం ఒకటి ఉఖ్రుల్ వెళ్తున్నది

నాగా విద్రోహులు ఏర్పాటు చేసుకున్న ఫెడరల్ హ్యాన్డ్ గ్రేనేడ్ లక్షిత సమావేశాలు టోలాయ్ వద్ద ఏర్పాటయిన కారణంగా సుమారు వేయి మంది నాగా విద్రోహులు అచటకు వచ్చినట్టు వార్తలు వెల్లాయి.

ఆఫ్రికా సమైక్యతాసంస్థ సమావేశం నుండి 8 దేశాల వాకౌట్

అడ్డిస్ అబాబా (ఇథియోపియా) మార్చి 7 (ఎ. పి)

గత రాత్రి తెల్లవార్లు జరిగిన బడ్జెట్ సమావేశంలో ఆఫ్రికా దేశాల రాజధాని మంత్రుల సమావేశం నిన్న ఉదయం సమాప్తమైనది.

ఈ సమావేశం ఆఫ్రికా సమైక్యతా సంస్థ చరిత్రలో తీవ్రమైనఘట్టంగా పరిణమించినదనని ఎవరో కోస్ ప్రతినిధి అన్నారు.

సమావేశం నుండి 8 దేశాల ప్రతినిధులు వాకౌట్ చేశారు. మరొక దేశ ప్రతినిధి వర్గం సమావేశ కార్యక్రమాలలో [illegible] పాల్గొనడానికి నిరాకరించి వెళ్ళిపోయారు.

సమావేశానంతరం మహా ప్రతినిధి వర్గాల నాయకులు ప్రతినిధులతో మాట్లాడుతూ కొన్ని ప్రతినిధి వర్గాలు మహా అంతరంగిక వ్యవహారాలలో కోర్యం చేసుకోవాలని ప్రయత్నించారని ఆరోపించారు ఆఫ్రికా సమైక్యతను విచ్ఛిన్నచెయ్యాలని ఈప్రతినిధివర్గాలుయత్నించినప్పటికీ అధిక సంఖ్యా సభ్యదేశాల వివేకం వల్ల సమావేశం చర్చలు కొనసాగాయని అయన అన్నారు.

సమైక్యతాసంస్థను మనబలపరుస్తుందని సభ్యదేశాలతో మైత్రినే పెంచిస్తున్న ఇరిమూనా ప్రతినిధివర్గనాయకుడు అన్నారు

కాస్ట్రో హత్యకు కుట్ర పన్నిన నేరంపై సైనిక అధికారుల అరెస్టు

హవానా, మార్చి 7 (రాయిటర్)

క్యూబా ప్రధాని ఫిడెల్ కాస్ట్రోను హత్య చేయడానికి కుట్ర పన్నారని క్యూబా సైనికాధికారులలో కొందరిపై నేరారోపణ చేశారు.

1961 లో జరిగిన "బే ఆఫ్ పిగ్స్ తిరుగుబాటు" నాయకుడు మాన్యువెల్ ఆర్టిమ్, అమెరికా గూఢచారి దళం ఉమ్మడిగా క్యాస్ట్రోను హతమార్చడానికి కుట్ర పన్నారని క్యూబా దేశీయాంగ శాఖ ప్రకటన తెలుపుతున్నది.

ఇద్దరు సైనికాధికారులను గత సోమవారం నాడు అరెస్టుచేశారు. ఈ ఇరువురిలో ఒకరు రోలాండా క్యూబెలాస్ డాక్టర్ కాస్ట్రో గెరిల్లా కమాండర్లలో ఒకరు కాస్ట్రో అధికారంలోకి వచ్చిన తరువాత క్యూబెలాస్ హవానా యూనివర్సిటి విద్యార్థి సంఘానికి అధ్యక్షుడైనాడు.

యుగోస్లావియా వాణిజ్య మంత్రి ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, మార్చి 7 యుఎన్ఐ

యుగోస్లావియా వాణిజ్య మంత్రి నికోలాజు వెరోలిక్ నేడు ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ వచ్చే ఐదేళ్ళలో భారత యుగోస్లావియా దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు అనేటికాయేడు అభివృద్ధి చెందగలవన్న ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ అని సంవత్సరానికి 14 నుండి 15 శాతం మేరకుఉభయ్రాల వృద్ధి చెందగలవన్నారు.

భారతదేశానికి మరింత ఆర్థిక సహకారం అంద చేయాలన్న ఉద్దేశంలో తమ దేశం వున్నట్టు అయన తెలిపారు.

ఐదేళ్ళ వాణిజ్య ఒప్పందం గురించి చర్చలు జరపడానికై యుగోస్లావ్ వాణిజ్య మంత్రి జువెరోలిక్ కలకత్తా నుండి ఇక్కడికి వచ్చారు.

1970వ సంవత్సరం వరకుఅమలులో వుండే దీర్ఘకాలిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే విషయమై సంప్రదింపులు జరపడానికి తాము వచ్చినట్టు అయన వెల్లడించారు.

మిజోజిల్లా కేంద్రపాలనుండి ఐజాల్ స్వాధీనం

షిల్లాంగ్, మార్చి 6(పి.టి.ఐ)

మిజో జిల్లాలోని ఐజాల్ పట్టణాన్ని మన సేనలు నేటి సాయంత్రం పూర్తిగా వశపరచుకోవడంతో తిరుగుబాటు దారులు ఏ క్షణంలోనైనా లొంగిపోయే పరిస్థితి ఏర్పడినట్టు నేటిరాత్రి ఇక్కడకు వార్తలు చేరాయి.

విద్రోహ శక్తులను ఏరివేయడంలో మన సైనికులకు మిజో ప్రజలు పూర్తిగా తోడ్పడుతున్నట్టు కూడా అనధికారికంగా చేరిన వార్తల ద్వారా తెలుస్తున్నది.

అతకుముందు ఇజాల్ మార్కెట్ కు తిరుగుబాటు దారులు నిప్పు పెట్టారు. మనసేనలు వారిని పూర్తిగా లొంగదీసుకొనడానికి పూరణం వారు ఊపనికి తలపడ్డారు. మార్కెట్ లో అధికభాగం దగ్ధమైనట్టు ఆ వార్తలద్వారా తెలుస్తున్నది

నేటి సాయంత్రమే మన సేనలు ఐజాల్ పట్టణాలో ప్రవేశించాయి

ఇది ఇలా ఉండగా, మిజో నేషనల్ ఫ్రంట్ ను అక్రమ సంస్థగా పరిగణిస్తూ కేంద్ర ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది.

ఐజాల్ పట్టణానికి మన సేనలు ఇంకా కొన్ని మైళ్ళ దూరంలో ఉండగా కేంద్ర హోంశాఖపై ప్రకటన చేసింది.

మిజో కొండప్రాంతపరిస్థితిపై అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహోతో చర్చలుజరిపే నిమిత్తం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రేపుఉదయం 11గంటలకు గౌహతి చేరతారని కూడా నేడు ప్రకటించారు

బోర్డర్ విమానాశ్రయంవద్ద శ్రీ చాలిహోతో సమావేశమై ఆమె తిరిగి వెంటనే కలకత్తావస్తారు.

అస్సామ్ రైఫిల్ దళంపై మిజో నేషనల్ ఫ్రంట్ వలంటీర్లు నిన్న భారీ యెత్తున దాడి జరపడంతో పరిస్థితి తీవ్రతలోనం దరించినదని అంతకు ముందు తెలిసింది. అయితే తిరుగుబాటు దారులకు తీవ్రమైన జననష్టం కలుగచేసి ప్రత్యర్థులను మన సైనికులు తిప్పికొట్టినట్టు నేటి సాయంత్రానికల్లా షిల్లాంగ్‌కు వార్తలుచేరాయి.

సరిహద్దులలోని చౌకీలపై తిరుగుబాటు నేటి సాయంత్రంవరకూ దాడులు జరిపినట్టు అంతకుముందు చేరిన వార్తల ద్వారా తెలిసింది.

మన సరిహద్దుభద్రతాబలగాలకు విద్రోహులకు మధ్య భారీయెత్తున కాల్పులు జరుగుతూ ఉండడంతో మిజోజిల్లాలో పరిస్థితి ఉద్రిక్తంగానే ఉన్నది.

ఐజాల్ కు వచ్చే మార్గంలో పలుచోట్ల విద్రోహులకు, మనసైనికులకూ సంఘర్షణ జరిగింది. తిరుగుబాటు దారుల నుండి మన సైనికులు పెద్దయెత్తున ఆయుధాలూ, మందుగుండు సామగ్రి వశపరచుకున్నారు.

మిజో నేషనల్ ఫ్రంట్ తుడిచిపెట్టబడినట్టు చెప్పుకున్న అధికారులతో సహా పలువురు విద్రోహులు పట్టుబడ్డారు.

హోంశాఖ మంత్రిత్వశాఖ ప్రకటన

న్యూఢిల్లీ, మిజో నేషనల్ ఫ్రంట్ కు రక్షణ నిబంధనల క్రింద నిషేధిస్తూ కేంద్రహోంమంత్రి తనశాఖ నేడు ఒక ప్రకటన చేసారిది.

అనంస్థకుచెందిన ప్రదేశాలు మా, చరాచాపి అస్సామ్ ప్రభుత్వ మూ, కేంద్ర మూ స్వాధీనపరచుకునే అధికారం ఈ ఉత్తర్వువల్ల లభించింది ఆ సంస్థనిధులఖాతాలూ స్వాధీనం చేసినట్టు ఆ సంస్థ సమావేశాలకు హాజరయినారనీ ఆ సంస్థకు చెందిన పత్రాలు ప్రచురించేవారినీ ఆసంస్థ కార్యకలాపాలకు ఏ విధంగా సైనా తోడ్పడేవారికి ఐదేళ్ళవరకూ కఠినశిక్ష జరిమానా విధించవచ్చునని హోంమంత్రిత్వశాఖ తన ప్రకటనలో పేర్కొన్నది.

క్రైస్తవ ఫాదరీ వద్ద ట్రాన్స్మిటర్ పట్టుబడిన సంఘటనపై ప్రశ్నలు

గూఢ చర్యలు జరుపుతున్నట్టు రుజువులు లభించ లేదని అసెంబ్లీలో హోమ్ మంత్రి వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 7

ఇటీవల భారత-పాక్ ఘర్షణ సమయంలో రాజమండ్రిలోని ఒక క్రైస్తవ మిషనరీ ఇంట్లో లైసెన్సులేని ఒక ట్రాన్స్ మిటరు, మరికొన్ని వస్తువులు లభించిన సంఘటనపై అసెంబ్లీలో సభ్యులు నేడు ప్రశ్నలవర్షం కురిపించారు.

ఆ మిషనరీ భారతజాతీయుడేనని, కోర్టులో అతనిని విచారించి జరిమానా విధించారని అతను జరిమానా చెల్లించాడు కూడానని హోమ్ మంత్రి శ్రీ మీర్ అహమద్ అలీఖాన్ అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మధ్యవ జోక్యం చేసుకొని చేర్చిన రుజువులేవి ఆధారాలు ఏమీ లభించలేదన్నారు. అయినా ఐ. జి. పి. నుండి సమగ్రమైన సమాచారం తెప్పించగలవని. అవసరమైతే మళ్ళీదర్యాప్తు జరిపించగలవని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

శ్రీయుతులు వి. సత్యేశ్వరరావు, వి. సత్యనారాయణ ఒక ప్రశ్న ద్వారా ఈ క్రైస్తవ మిషనరీ వ్యవహారాన్ని గురించి అడిగారు.

హోంమంత్రి ఈ క్రింది వివరాలు తెలియ చేసారు.

"క్రైస్తవ ఫాదరీ రెవ్ రెవ్ ఎడ్వర్ రాజమండ్రిలోని హెచ్. సి. ఎల్ స్కూల్ హెడ్ మాస్టరు ఉయన ఇంటిసోదా చేయగా వైర్ లెస్ ట్రాన్స్ మిటింగ్ పెట్టు కెమెరాలు లభించాయి. గతనెల ప్లేబరులో ఈసోదా జరిగింది. కోర్టు విటర్ రించి నాలుగువేల 2 వేల రూపాయల జరిమానా విధించింది. నిందితుడు జరిమానా చెల్లించి విడుదలైనాడు"

శ్రీ సత్యేశ్వరరావు నిర్బంధితుడు పాకిస్తాన్ కు ఏజంటుగావనిచేసే వాడన్న వుహార్లు నిజమేనా?

హోమ్‌మంత్రి అవ్యక్తి గూఢచారి చర్యలు జరుపుతున్నట్టుసాక్ష్యాధారాలు లభించలేదు.

శ్రీ శ్రీ కృష్ణఅమెరికానుండిఅందిన సమాచారాన్ని పాకిస్తాన్ కు ప్రసారం చేసే వాడన్నమాట నిజమేనా?

హోమ్ మంత్రి:- అందుకు తగిన సాక్ష్యాధారాలు లభించలేదు.

శ్రీ జి. లచ్చన్న:- నిర్బంధితుడివద్ద ట్రాన్స్‌మిటర్ లభించి కాబట్టి అతను ఎంతకాలం ఇట్టి దానినుపయోగిస్తున్నాడో తెలుసుకోవడానికి యత్నించారా?

మంత్రి:- ఈ ఫాదరీ 1962-68లో వారణాసిలో ఉన్నాడని, అక్కడినుండి అనేక వస్తువులు అక్రమ రవాణా చేసాడని దర్యాప్తులో తేలింది. దొంగ రవాణా చేసిన వస్తువులలో వైర్లెస్ ట్రాన్స్‌మిటరు పోర్టబుల్ మూవీ కెమెరా, టేప్ రికార్డరు. మరికొన్ని కెమెరాలు అతని మీద కేసులో దొరికాయి

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- సోదాలో ఏమైనా ముఖ్యమైన అధికార పత్రాలు లభించాయి.

మంత్రి - సోదా పూర్తిగానే జరిగింది ముఖ్యమైన పత్రాలేవీ లభించలేదు

శ్రీ పిల్లలమర్రి:- కొన్ని జాగీరాలు దొరికాయనే వార్తలు ఆధారిత సమాచారం తెలుపుతున్నది

మంత్రి:- మాకు మాత్రం అలాంటి సమాచారం అందలేదు. ఉదయం10-30 నుండి సాయంత్రం 3 గంటల దాకా ఇంట్లో గాలించారు.

శ్రీ కొండాలక్ష్మణ్ - ఎంతకాలం నుండి వైర్ లెస్ ట్రాన్స్‌మిటర్ వాడుతున్నాడు. ట్రాన్స్‌మిటరును ఆ వ్యక్తి ఉపయోగిస్తున్నాడా లేక ఊరకఅక్కడ పడిఉందా?

మంత్రి:- వైర్ లెస్ పెట్టు 500మైళ్ళ

(మిగతా 3వ పేజీలో)

రక్షణ నిబంధనల క్రింద బెంగాల్ పి. యస్. పి. నాయకుని అరెస్టు

కలకత్తా మార్చి 7 (పి. టి. ఐ)

పశ్చిమ బెంగాల్ ప్రజా సోషలిస్టు పార్టీ కార్యదర్శి ప్రొఫెసర్ పశుపతి గుహాను రక్షణ నిబంధనల క్రింద పోలీసులు నేటి ఉదయము ఇక్కడ అరెస్టు చేసారు

అదే సమయం ఇతరహామరక్షణ చాయకులనుకూడా మరికొంత మందిని అరెస్టు చేసినట్టు తెలుస్తున్నది.

కలకత్తాలో నేడు ప్రశాంత పరిస్థితి నెలకొన్నది వాడియా ఇరవై పాలుగు పరగణాల జిల్లాలో కూడా నేడు ఎటువంటి అవాంఛనీయమైన సంఘటన జరగలేదు.

దేశరక్షణ నిబంధనల అమలుకు ఉత్తర్వులు

ముఖ్యమంత్రులు మన్నించగలరని ప్రధాని ఆశాభావం

న్యూఢిల్లీ మార్చి 7 పి.టి.ఐ

అత్యవసర పరిస్థితులలోనే దేశరక్షణ నిబంధనలను అమలు జరపాలన్న ఉత్తర్వులను ముఖ్యమంత్రులు మన్నించగలరన్న ఆశాభావాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వ్యక్తం చేసారు.

నిన్న రాత్రి ఇక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో విలేకరులు అడిగిన ప్రశ్నలకు జవాబు చెబుతూ తమ రాష్ట్రాలలోని పరిస్థితులను ముఖ్యమంత్రులే అవసరమైన చర్యలు తీసుకోగల రన్నారు. శాంతిభద్రతల కొరకు దేశ రక్షణ నిబంధనలను అమలు చేయవలసిన అవసరము నిర్ణయించే వ్యక్తులు ముఖ్యమంత్రులేనని శ్రీ గాంధీ అన్నారు.

మోరే పాతికేళ్ళకు అంత్యక్రియలు

పూనా మార్చి 17 (పిటిఐ)

మొన్న మృతి చెందిన శ్రీ మోరే సభ్యుడు ఎస్.ఎస్ మోరే శాతకర్ణి నిన్న ఇక్కడ అంత్యక్రియలు జరిగాయి.

నగరంలోని ప్రముఖులు ఈ దహన సంస్కారాలకు హాజరైనారు

మోరే పేదానిరతికి జోహార్లర్పిస్తూ ఈ సందర్భంలో జరిగిన సభలో పలువురు వక్తలు మాట్లాడారు.

మిజోలో పరిస్థితి

[illegible]

ప్రశాంత పరిస్థితి

[illegible]

హింసాత్మక చర్యల వల్ల ఆహార సమస్య పరిష్కారం కాదు

బెంగాల్ సంఘటనలపై ప్రధాని ఇందిర వ్యాఖ్య

కలకత్తా, మార్చి 6 (పిటిఐ)

పశ్చిమ బెంగాల్ లో ఇటీవలి హింసాత్మక సంఘటనలు "దురదృష్టకరమైనవని" ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ అన్నారు

శ్రీమతి ఇందిరాగాంధీ రాజ్‌భవన్‌లో పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ, ఆహార పరిస్థితిపై ప్రారంభమైన ఆందోళన హింసాత్మక సంఘటనలకు దారితీసినందుకు విచారం ప్రకటించారు.

ఆస్తి పాస్తులకు నష్టం కలిగించడం, ఆహార సమస్య పరిష్కారానికి ఏవిధంగాను తోడ్పడదని ఆమె అన్నారు.

ప్రజల ఇబ్బందులను తొలియ కేసి ఉద్రేకంతో ఆహార సమస్యపై ఆందోళన ప్రారంభించారనీ దానిని [illegible] శాంతి భద్రతలను కాపాడడానికి నిన్నటిరోజున సైన్యాలను తరలించిన తరువాత పరిస్థితి అదుపులోనికి వచ్చిన దని ప్రభుత్వ సచివాలయానికి నేటి సాయంత్రం చేరిన సమాచారంవల్ల తెలుస్తుంది.

వాడియా జిల్లా కేంద్ర పట్టణమైన కృష్ణానగర్ లో, ముందు జాగ్రత్తకై అవసర దర్యాగా కర్ఫ్యూ విధించారు

ఇచ్చాపుర కృష్ణానగర్ లో 80 మందిని అరెస్టు చేసారు. పట్టణంలో నిన్న టి కొలువున 28 అరెస్టులు జరిగాయి.

వివిధ ప్రాంతాలలో రోడ్లపై అడ్డంగా కొన్ని బండలు వేయడం మొదలైన అక్రమాలకు పాల్పడడం మినహా కృష్ణానగర్ పట్టణంలో నేటి మధ్యాహ్నం వరకు ప్రధానమైన సంఘటనలేవీ జరగలేదు.

కృష్ణానగర్ బజార్ లో ఒక ఇంటికి దహనం చేసిన సంఘటనను ప్రభుత్వం దృవీకరించింది. కాని దీనికి సంబంధించి ఎవరు అరెస్టు అయినట్టు తెలియలేదు.

కృష్ణానగర్ లో నిన్న రెండు రోజులుగా జరుగుతున్న సంఘటనలు [illegible] వ్యక్తులు పోలీసులు ఆయుధాలు [illegible] ఒక కార్యాలయానికి [illegible] ఉరితీశారు.

లిమా సమీపంలో విమానంకూలి నలుగురి మరణం

లిమా, మార్చి 7 (ఎ.ఎఫ్ పి.)

లిమాకు 150 కిలోమీటర్ల దూరంలో ఒక కాస్ సెలెమన్ విమానం కూలిపోయిన పలితంగా నలుగురు ప్రయాణీకులు మరణించారు.

చైనాలో ప్రజలకు పాలకుల హితబోధ

టోక్యో, మార్చి 7 (ఎపి)

విప్లవ పథంలో ఎగుడు దిగుళ్ళను చూసిన ఆందోళన చెందవద్దని చైనా ప్రధానమంత్రి నేడు ప్రజలకు హితబోధ చేసింది

అతిగ భవిష్యత్తులో మరకొన్నిపైపథాలు [illegible] విచ్ఛిన్నమవుతాయని [illegible] అనంతరం [illegible] ప్రజలకు [illegible] చేయడం కొనసాగిస్తూ పాలకవర్గం హింసతో పోరాడుతూ [illegible] అవుతాయని [illegible] మధ్యాయం.

[illegible] పాలకులు [illegible] ఉండవచ్చునని కూడా అనుకుంటున్నారు

వాయిదాలుమీరిన తక్కావి బాకీలపై అదనపు వడ్డీ మాఫీకి ప్రభుత్వ నిరాకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 7

దళారుల క్రింద ప్రభుత్వం నుండి తక్కావి రుణాలు తీసుకుని, బాకీలు చెల్లించలేకపోతున్న సన్నకారు రైతులపై విధించిన అపరాధపు వడ్డీని రద్దు చేయాలని ప్రతిపక్ష సభ్యులు నేడు అసెంబ్లీలో కోరారు.

అసలు రుణం తీసుకున్న మొత్తం కన్నా యీ అపరాధపువడ్డీ మొత్తం ఎక్కువైపోతున్నదని సభ్యులు వివరించారు.

ఈవిధమైన అపరాధపన్నును రద్దు చేయడానికి నిబంధనలు అంగీకరించవని చెబుతూ రెవిన్యూ మంత్రి ప్రతిపక్షాల అభ్యర్థనను తిరస్కరించారు.

ఈ విధంగా అపరాధం రద్దు చేసినట్లయితే రైతుల నుండి తక్కావి అసలే వసూలు కాదని అందువల్ల 8వ నిబంధనసవరణ చాలనే కొత్తగా మన్నించడం సాధ్యం కాదని రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కొన్ని అనుబంధ ప్రశ్నలపై జోక్యం చేసుకుని సమాధానం చెబుతూ అపరాధపువడ్డీ విధించడం వల్ల రుణాలు తీసుకున్న వారిలో ఒక విధమైన మానసికస్థితి ఉంటుందన్నారు. అపరాధపు వడ్డీ పడుతుందనే భయంతోనే రైతులు రుణం బకాలలో తిరిగి చెయడానికి ప్రయత్నిస్తారని అయన అన్నారు.

[illegible] వారి రైతులను [illegible] పెట్టడం [illegible] లేదని ముఖ్య మంత్రి [illegible] అన్నారు. [illegible] తిరిగి [illegible] మధ్య [illegible] వివరించారు.

ఉండాలని బాకీలు చెల్లించనివారిపై అపరాధం విధించాలని ఆయన అన్నారు. రుణాలు తిరిగి వెయడానికై రైతులకు ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పించినదని ఐనప్పటికీ వారు బాకీలు చెల్లించకపోతే ప్రభుత్వం ఇంతకన్నా ఏమీ చెయ్యలేదని ముఖ్య మంత్రి అన్నారు.

అంతకు ముందు రెవిన్యూ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి శ్రీ ఎస్. వెంకయ్య ప్రశ్నకుసమాధానం చెబుతూ గత జూన్ 30 వ తేదీ నాటికి నెల్లూరు జిల్లాలో తక్కావి రుణం మొత్తం కన్నా అపరాధపు వడ్డీ మొత్తం ఎక్కువఅయిన కేసులు నాలుగు ఉన్నాయని చెప్పారు.

1958లో ఈ రుణాలు ఇవ్వడం జరిగినదని. ప్రతి పదిరూపాయలకు నెలకు 6 పైసల వంతున అపరాధపు వడ్డీ విధిస్తున్నారనే శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు మంత్రి చెప్పారు ప్రస్తుత పరిస్థితులలో యీ అపరాధం రద్దుచేయడం సాధ్యంకాదని మంత్రి చెప్పారు

ఐ. టి. శాఖలో ప్రభుత్వం లక్షల కొద్దీ రూపాయల బాకీలు రద్దు చేస్తున్నదనీ ఆ పరిస్థితులలో చిన్న రైతుల విషయమైన బాకీ సమాధానాలు రద్దు చేయడానికి ప్రభుత్వం ఎందుకు వెనకాడుతున్నదో అర్థం కావడం లేదని శ్రీ వెంకటేశ్వర్లు అన్నారు. రెవిన్యూ బాకీలను ఎక్కైజ్ బాకీలతో పోల్చడంలో అర్థం లేదని మంత్రి అన్నారు.

1956లో నుండి అర్థిక చిక్కులవల్ల తక్కావి బాకీలు చెల్లించలేక పోతున్న వారిపై విధించిన అపరాధం మాత్రమే రద్దుచేయాలని అముకోరుతున్నామని అందరికీ యీ అపరాధం రద్దుచేయాలని అడగడంలేదని శ్రీ పిల్లల మర్రి వివరించారు.

రాష్ట్ర సమాచార పౌర సంబంధముల శాఖ
భారత ప్రభుత్వ
విద్యాశాఖ
సహకారంతో సమర్పించు
సోవియట్ బ్యాలె నృత్యం
రవీంద్ర భారతిలో
7-3-1966
8-3-1966 | తేదీలలో సాయంత్రం 6-30గంటలకు
9-3-1966 తేదీన రాత్రి 9 గంటలకు
రు. 5, 3, 2 టికెట్లు 7, 8తేదీ ప్రదర్శనకు అమ్ముడయిపోయాయి
7వ తేదీ 8వ తేదీ ప్రదర్శనకు తగుమాత్రం రు 10 టికెట్లు, 9వ తేదీ ప్రదర్శనకు రు. 10, 5, 3 టికెట్లు రాష్ట్ర టూరిస్ట్ ఇన్‌ఫర్ మేషన్ బ్యూరోలో ప్రతిరోజు ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటలమధ్య అమ్మబడును
మార్చి 7వ తేదీ ప్రదర్శనకు
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి గారు
మార్చి 8వ తేదీ ప్రదర్శనకు
రాష్ట్ర సమాచార, కార్మిక, రవాణా శాఖామంత్రి
శ్రీ బి. వి. గురుమూర్తి గారు
అధ్యక్షత వహించడానికి దయతో అంగీకరించారు
టి. రామచంద్రరావు
డైరెక్టర్

పంచాంగం

మంగళవారం మార్చి–8

శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఫాల్గుణ కృష్ణ విదియ రాత్రి 7 తెల్లవారుజామున గం. 8–39 నిః వరకు తదుపరి తదియ ఉత్తర మధ్యాహ్నం గం. 12–34 నిః వరకు తర్వాతహస్త నక్షత్రం రాత్రి గం. 8–26 నిః లు గండి గం. 9–57 నిః లవరకు.

వేనకు తయు సర్వి సాధారణముగా శుభం ఉపయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ స్పెక్యులేషన్ కూ శుభకరం. పనివారి విషయములకూ ప్రయాణములకూ ఉద్యోగ విషయములకూ బంధుమిత్రుల నుండి సహాయం కలుగుట శుభము

మధ్యాహ్న సాయంకాలమయితే బహిరంగ సభలకూ వ్యాపారపు ఒప్పందములకూ స్థిరాస్తుల కూములు కొనుగోలు చేయుటకూ స్పెక్యులేషన్ కూ శుభము

వ్యాపార రంగం:– వెండి బంగారం పత్తి జనపనార స్టాకు లు పెరగడమ్మను నూనెలు నూనెగింజలు యథాతథముగా నుండును

ఆంధ్రభూమి

మంగళవారం, 8 మార్చి 66

సుడికారంలో మార్పు

అత్యున్నత స్థానాలలో ఉన్న పాలకవర్గ ప్రముఖులు క్రమక్రమంగా తమ బహిరంగ ప్రవర్తనలో వినియోగిస్తున్న సుడికారం వింతగా, ఆందోళనకరంగా ధ్వనిస్తున్నది. ఒకటొకటిగా తలయెత్తుతున్న సమస్యలను సరిగా అవగాహన చేసుకోవడం వాటి విజృంభణకు తమ బాధ్యత ఎంతవరకూ ఉన్నదో ఆత్మశోధన చేసుకుని లోపాలను సవరించుకోవడం. వారి కనీస బాధ్యత. అటుతర్వాత ప్రజల సహకారాన్ని కోరడం లభించకపోతే మందలించడం; చేయవచ్చు. చిరకాలంగా తాము అనుసరిస్తూ వచ్చిన విధానాల అసమర్థతను కప్పిపెట్టి, అహరహమూ ప్రజలకు "బుద్ధి" చెపుతూండడం పైగా కటువైన భాషను వినియోగించడం.— సమర్థనీయ విధానం కాదు. అటువంటి పద్ధతికి ప్రజాస్వామ్యంలో అసలే చోటు లేదు.

పశ్చిమ బెంగాల్ కల్లోల భరితంగా తయారయేసరికి ప్రధాని ఇందిర కలకత్తా వెళ్ళారు. ఆహార ధాన్యాల కొరతను, సరఫరాలోని అవకతవకను నిర్దాక్షిణ్యాన్ని ఊతగా తీసుకుని ఆందోళనలోకొన్ని చోట్ల దౌర్జన్యం చెలరేగింది. హింసకూ, విధ్వంసకాండకూ ప్రజలు దిగజారిపోయారు. అటువంటి అరాజకాన్ని ఎవరూ హర్షించరు. సమర్థించరు. ఒకవేళ అవకాశం దొరికింది గనక ప్రతిపక్షాలలో తీవ్రవాదులు ప్రజలను అరాజకానికి పురిగొల్పారు. తిరిగి శాంతిభద్రతలను పర్యవేక్షించడానికి పోలీసు శక్తిచాలకపోవడాన్ని రప్పించవలసి వచ్చింది.

ఉద్రేకాలు రెచ్చిపోయిన సమయమది. అలాంటి సందర్భంలో కలకత్తాలో ప్రధాని ఏ విధంగా ప్రసంగించాలి? అరాజకాన్ని ఖండిస్తూ, తిండిగింజల సరఫరా విషయంలో సక్రమమైన ఏర్పాట్లు తక్షణం జరుగుతున్నాయని ప్రకటించాలి. అసంతృప్తిని, అరాజకాన్ని రెచ్చగొట్టిన మూలకారణాన్ని తొలగించినవాడు ప్రజలు అదుపులోకి వాళ్లం అని చెప్పవస్తారు తీవ్రవాద ప్రతిపక్షాలఉద్యోగులు ఎవరూ హర్షించరు. అరాజకమే సంఘజీవనానికి హానికరమని ప్రభుత్వంతోపాటు ప్రజలకూ తెలుసు. ప్రజలు కాళ్లా ఉద్వేగానికి ఎందుకు లొంగిపోతారు? కేవలం ప్రతిపక్షాల దుర్బోధల వల్లనే ప్రజలు వివేకాన్ని కోల్పోతారనడం హాస్యాస్పదం.

కలకత్తాలో విలేకరుల గోష్ఠిలో మాటాడుతూ ప్రధాని ఇందిర వెలువరించిన అభిప్రాయాలు, చేసిన హెచ్చరికలు గమనించదగినవి. "విధ్వంసక చర్యలకు తలపడి ప్రభుత్వపు ఆస్తిపాస్తులను ధ్వంసం చేసినందువల్ల ఆహార సమస్య పరిష్కారం కాదు" అన్నారు అతరాలా నిజం. ప్రజలను ఆమె యించా మందలిస్తూ "భారతదేశంలోనేకాక, ఆగ్నేయాసియా అంతటా బియ్యానికి కొరత ఏర్పడిందనేది ప్రజలు అర్థంచేసుకోవాలి" అన్నారు. "ప్రజలు బాధపడాలని ఎవరూ (అవగాహన కలిగిన వర్గమా?) కోరడం లేదు. సహాయంచేయడానికి ఏదైనా మార్గం ఉంటే మేము చేస్తాము"— అని రాజనం ఉట్టిపడుతూ మాటాడారు

అది ప్రజాస్వామ్య నాయకుల భాష కానేకాదు; సుడికారం అంతకన్న కాదు. దౌర్జన్య చర్యలకు తలపడడం ప్రజల తప్పు అని అందరూ అంగీకరిస్తారు. ప్రజలను అటువంటి నికృష్టస్థితికి తీసుకువచ్చిన సేన్ మంత్రివర్గపు తప్పుడు ప్రవర్తన సంగతేమిటి? కలకత్తాలో, జిల్లాలలో. బ్లాక్ మార్కెటు సైరవిహారం చేస్తున్నది. ఉన్న నిల్వలు సక్రమంగా పంపిణీ అవడానికి సేన్ ప్రభుత్వం ఏం చేసింది? భారీ వర్తకులు సంఘాన్ని అమానుషంగా పీడిస్తూంటే, దినదినానికీ పరిస్థితి దిగజారుతూంటే. సేన్ ప్రభుత్వం ముందుగానే మేల్కొని గట్టి చర్యలు ఎందుకు తీసుకోలేదు? ప్రజల బాధల్ని నివారించడంకన్న తమ ముఠా తగాయిదాలే బెంగాల్ కాంగ్రెస్ కు అతిముఖ్యమైనాయి. ధనికవర్గాలతో స్నేహం, ముఠా తగాయిదాలు–బెంగాల్ కాంగ్రెస్ కు ఆ రెండే ప్రపంచమై కూర్చున్నాయి నేటి బెంగాల్ కల్లోలానికి సేన్ ప్రభుత్వ బాధ్యత ఎంత? ఆ సత్యాన్ని కూడా ప్రధాని అంగీకరించి, బెంగాల్ కాంగ్రెస్ నాయకుల నైతిక పతనాన్ని ఘాటుగా ఖండించి ఉంటే బాగుండేది. ప్రజలొక్కరివే మందలించడం ఏం న్యాయం?

ప్రజలు బాధపడాలని ఎవరూ కోరడం లేదు అన్నారు ప్రధాని. అదెవిధంగా, అరాజకం కావాలని ప్రజలుకూడా కోరుకోరు. అరాజకం వల్ల చివరకు నష్టపడేది ప్రజలే గాని నాయకులుకారు. ఆ సంగతి ప్రజలకు తెలియదా? విప్లవ వాతావరణంలో పుట్టి పెరిగిన శ్రీమతి ఇందిర యిటువంటి భాష మాటాడడం విచారకరం. ఆహార సమస్యను ఆమూలాగ్రంగా పరిశీలిస్తామని ఆమె అన్నారు. పరిస్థితి పూర్తిగా దిగజారిపోయి అదుపు తప్పే వరకూ ప్రభుత్వం ఏంచేస్తున్నదని సామాన్యుడి ప్రశ్న. పదిహేనేళ్ల ప్లానింగు ఏమైనట్లు? తమ అసమర్థతను అంగీకరించడానికి పాలక వర్గానికి ప్రతిష్ఠ, రాజనం అడ్డు వచ్చినప్పటికీ ప్రజాస్వామ్య భాషలో ప్రసంగించడం కనీస కర్తవ్యం.

ఎన్నికల సర్దుబాట్లకు ఎస్.ఎస్.పి–డి.ఎం.కె మధ్యఅంగీకారం

ఎస్. ఎం జోషీ ప్రకటన

మద్రాసు, మార్చి 7 (యు యస్. ఐ)

కాంగ్రెస్ దుష్పరిపాలనను అంత అంతమొందించడమే సంయుక్త సోషలిస్టుపార్టీ లక్ష్యమని, ఈ లక్ష్య సాధనకై తమపార్టీ వచ్చేజనరల్ ఎన్నికలలో ఏకీకృత చర్యలు గైకొనగలదని సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. జోషి నిన్న ఇక్కడ ప్రకటించారు.

తమ పార్టీ ప్రధానమైన విషయాలలో పూర్తిగా భిన్నమైన కమ్యూనిస్టు పార్టీ వంటి పార్టీలతో "కాజీకప్పుదం" మౌలికాంశాలపై విశేషాలు లేని పార్టీలతో పరస్పర సహాయ ఒప్పందం, ఏకాభిప్రాయం కుదిరేదున్న పార్టీలతో యునైటెడ్ ఫ్రంటును కుదుర్చుకుంటుందని శ్రీ జోషి చెప్పారు.

వచ్చే జనరల్ ఎన్నికలలో సంయుక్త సోషలిస్టు పార్టీ 100 పార్లమెంటు స్థానాలకు 600 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను పోటీ చేస్తుందని చెప్పారు.

తమపార్టీ బీహార్ మద్రాస్, పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాలలో ప్రత్యేక్షంగా పోటీ చేస్తుందని అయితే ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

తనకు డి.యం.కె. వారితోకుడు శ్రీ సి.ఎన్ అన్నాదురైకు మధ్య జరిగిన చర్చలను ప్రస్తావించి బహుముఖ పోటీల వల్ల కాంగ్రెసేతరశక్తులు చీలిపోకుండా చేయడానికిగాను ఎన్నికలలో సర్దుబాటుకు వారు అంగీకరించారని శ్రీ జోషి చెప్పారు

పశ్చిమబెంగాల్ కొత్తకూటి శ్రీ జోషి బలపరచారు

అత్యవసర పరిస్థితిని కొనసాగించడం రాజ్యాంగాన్ని బలహీనం చేయడమేనని తెలుపుతూ అత్యవసర పరిస్థితిని వెంటనే తొలగించాలని అయన కోరారు.

లావోస్ వెళ్లిన సైనిక వైద్యదళం ఇండియా తిరిగి రాక

న్యూఢిల్లీ మార్చి 8 (యు ఎస్. ఐ)

లావోస్‌లో భారతీయ సైనిక వైద్య సిబ్బంది సుమారు 1 64 000 మందికి చికిత్స చేశారు సుమారు 800 మందిని ఆస్పత్రిలో ఉంచి చికిత్సచేశారు. గత 21 నెలలుగా నిరక్కడ వైద్యసేవ కేస్తున్నారు 1964 మే మాసంలో వెళ్ళిన మన వైద్యబృందం గతమాసమే ఇక్కడి నుండి తిరిగి వచ్చింది

ఈ బృందం 30 పడకలు ఒక ఆస్పత్రిని నిర్వహిస్తుంది ఒక సంచార చికిత్సాలయం కూడా ఉంది

ప్రచారంకోసం ప్రశ్న వేసినట్టు మంత్రి విమర్శించవచ్చునా?

అసెంబ్లీలో సభ్యుల అభ్యంతరం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7

పత్రికలలో ప్రచారంకోరం ఫలానా ప్రశ్నలు వెస్తున్నట్టు మంత్రి ఒక సభ్యుడిపై ఆరోపణ చేయవచ్చునా?

నేడు అసెంబ్లీలో శ్రీ బావిశాల గోపాలకృష్ణయ్య ఈ ప్రశ్న తీసుకువచ్చారు. దీనిపై ముఖ్యమంత్రి మరో పాయింటు ఆఫ్ ఆర్డర్ తెచ్చి, "వచ్చే జనరల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఫలానావని చేస్తున్నదని ఏ సభ్యుడైనా అరోపణ చేయవచ్చునా అనేనిషయంపై రూలింగ్ ఇవ్వాలని కోరారు.

సభ్యుడు ముఖ్యమంత్రి ప్రస్తావించిన విషయాలు అంతముఖ్యమైన వేమీకావని డిప్యూటీ స్పీకరు శ్రీ వాసుదేవనాయక్ వాటిని తోసిపేశారు

కొనసాగా ప్రశ్నేత్తుమ గురించి శ్రీ డి సీతారామయ్య అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి తెలిసి విమర్శను పురస్కరించుకుని శ్రీ వాసిలాల స్పీకర్ అభిప్రాయాన్ని కోరారు.

సహకారం పథకానికి తిరిగి మళ్ళారు ఇవ్వవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం పానీ గ్రామపంచాయతీ శాఖ ప్రాయగలదని శ్రీ సుబ్బారెడ్డి శ్రీ సీతారామయ్య ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు అదికారపూర్వకంగా మంజూరు ఇంకా లభించలేదు. కాగా ఫిబ్రవరి 22న పథకానికి ప్రారంభోత్సవం జరిగింది అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ ఈ ప్రశ్నకు సంబంధించి చాలాసార్లు అడిగారని శ్రీ సీతారామయ్య ప్రశ్నకు కాదాలని కోరుకున్నారో అర్థం లేదనుకుంటున్నారో తెలియడం లేదని మంత్రి అన్నారు. పత్రికలలో ప్రచారం కోసం అయన ఇలా పదే పదే ప్రశ్నలు వేస్తున్నట్టు కనిపిస్తున్నదని కూడా మంత్రి ఒక విమర్శ చేశారు

శ్రీ సీతారామయ్య మంత్రి విమర్శకు అభ్యంతరం చెప్పారు ఆయన పాయింటు ఆఫ్ ఆర్డర్ పై మాట్లాడుతూ రాష్ట్ర విభజనకు పూర్వం నుండి తాము ప్రశ్నలు అడుగుతున్నామనివివరించారు

శ్రీ సీతారామయ్య హౌస్ ఆఫ్ ఆర్డర్ ను డిప్యూటీస్పీకర్ తోసివేశారు

అంత ర్వాత శ్రీ బావిశాల గోపాలకృష్ణయ్య పాయింటు ఆఫ్ ఆర్డర్ పై మాటాడుతూ ప్రచారం కోసం ఫలానా ప్రశ్న వేస్తున్నారని ఏ సభ్యుడిపై నైనా విమర్శ చేయడం సమంజసం కాదన్నారు వెనుక శ్రీ అయ్యంగార వరదాచార్యరావు ఇట్టి రూలింగ్ ఇవ్వరాని కూడా శ్రీ బావిశాల వివరించారు.

శ్రీ సుబ్బారెడ్డి విమర్శ చేసినప్పుడు ఆయన దానికి అంతప్రాముఖ్యం ఇచ్చి అవలేదని డిప్యూటీ స్పీకర్ అన్నారు.

వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వ్యవహరిస్తున్నదని సభ్యులు విమర్శిస్తుండగా ప్రచారంకోసం ప్రశ్నలు వేస్తున్నారని తాము సభ్యులను ఎందుకు విమర్శించకూడదని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు

విమర్శించడం శ్రీ సుబ్బారెడ్డి ఉద్దేశంకాదని డిప్యూటీ స్పీకర్ మరోసారి వివరించడానికి ప్రయత్నించగా శ్రీ సుబ్బారెడ్డిగారిచే ఆ మాట చెప్పనివ్వండని శ్రీ బావిశాల అన్నారు

ముఖ్యమంత్రి విమర్శించడం అయన ఉద్దేశం కాదని ఎలా చెప్పగలము? ఉభయుల అభ్యంతరాలపైన రూలింగ్ ఇవ్వడం మంచిది

రూలింగ్ ఇవ్వవలసిన అవసరంలేదని డిప్యూటీ స్పీకర్ అన్నారు. దానిపై ముఖ్యమంత్రిగాని సభ్యులుగానిమ రేమీ మాటాడలేదు.

ఉస్మానియాలో అశోక మహతాకు గౌరవ ఆచార్య పదవి

హైదరాబాద్, మార్చి 7 (ఎస్ ఎస్)

ఉస్మానియా యూనివర్శిటీలో గౌరవ అధ్యాపకులుగా ఉండవలసిందని యూనివర్శిటీ పంపిన ఆహ్వానాన్ని మన్నించి ఢిల్లీనుండి వచ్చిన విద్యాత్రయములలో శ్రీంద ప్రణాళికలమంత్రి శ్రీ అశోక్ మెహతా చరిత్రకారుడు, డాక్టర్ కారాచారి (యం పి) డాక్టర్ వి. కె. ఆర్. వి రావు ప్రణాళిక సంఘ సభ్యుడు కలరు

నిజాంలో బాలుగెడు రోజులపాటు యూనివర్శిటీ గౌరవ అధ్యాపకులుగా వుండి విశ్వవిద్యాలయ అధ్యాపకులు పండితులతో అయా అంశాలపై సంప్రదింపులతో కూడిన చర్చలు జరుపవలసిందని ఉస్మానియా యూనివర్శిటీ ప్రముఖ పండితులను విద్యావేత్తలను కోరింది యూనివర్శిటీ ఆహ్వానాన్ని అంగీకరించిన మిగిలిన నలుగురి పేర్లు యిలా: డాక్టర్ మనీకిషుమార్ చటర్జీ హుమనిటీస్ ప్రొఫెసర్ కలకత్తా ప్రొఫెసర్ పి. మహేశ్వరి (ఢిల్లీ యూనివర్శిటీ బాటనీ శాఖాధ్యక్షుడు) ప్రొఫెసర్ టి.ఆర్. శేషాద్రి ఢిల్లీ యూనివర్శిటీలో రసాయనశాస్త్ర ఆచార్యుడు) డాక్టర్ నందన్ మీనన్ (న్యూఢిల్లీలోని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్)

1952 వ సంవత్సరంలో శ్రీ వి. కె. కృష్ణ మీనన్ డాక్టర్ సి. వి. రామన్ ఈ యూనివర్శిటీలో విజిటింగ్ ప్రొఫెసర్లుగా వ్యవహరించారు.

ఆస్ట్రియా ఎన్నికలలో కన్సర్వేటివ్ పీపుల్స్ పార్టీకి మెజారిటీ

వియన్నా, మార్చి 7 (రాయిటర్)

ఆస్ట్రియా పార్లమెంటు ఎన్నికలలో కన్సర్వేటివ్ పీపుల్స్‌పార్టీకి పూర్తి మెజారిటీ లభించింది.

166 స్థానాలకు పార్లమెంటులో 85 స్థానాలు ఈ పార్టీకి లభించినట్టు ఇంతవరకు వెల్లడైన ఫలితాల ద్వారా తెలుస్తున్నది.

సోషలిస్టులకు 74 స్థానాలు పూర్తిగా మితవాద పక్షమైన ఫ్రీడమ్‌పార్టీ, ఆరు స్థానాలు లభించాయి.

కాకోడ్కర్ గుజరాత్‌లో ఉన్నట్టు వెల్లడి

అహ్మదాబాద్ మార్చి 7 (పిటిఐ)

గత నవంబర్ 28న బొంబాయినుండి కనబడకుండా పోయిన గోవా ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తం కాకోడ్కర్ డిసెంబర్ 6వ తేదీ నుండి 1966 జనవరి 1వ తేదీ వరకు గుజరాత్ రాష్ట్రంలోని సౌరాష్ట్ర ప్రాంతంలో వున్నట్లు నేడు ఇక్కడి విశ్వసనీయమైన వార్త అందింది.

బొంబాయి పి.సి.సి. అధ్యక్షుడుగా ఖేర్

బొంబాయి, మార్చి 7 పి. టి. ఐ

బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు శ్రీ పి. జి. ఖేర్ నిన్న ఎన్నికయ్యారు.

జపాన్ విమాన ప్రమాదాలపై దర్యాప్తు ప్రారంభం

గొలెంకా (జపాన్) మార్చి 7 (ఎ. పి. రాయిటర్)

వ్యూహాత్మక కేంద్రం వద్ద నిన్న కూలిపోయిన బి. ఓ. ఎ. సి విమానం ఆకాశంలో ఉండగానే ముక్కలుగా చీలిపోవడం ప్రారంభమైనదని కళ్ళారా చూసినవారు చెప్పిన విషయాలు, ఫొటోల సాక్ష్యాధారాలనుబట్టి తెలుస్తున్నది.

ఈ విమాన ప్రమాదంలో 124 మంది మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే.

ఆకాశంలో మరో విమానంతో ఢీకొనడం ఈ ప్రమాదానికి కారణం కావచ్చునన్న విషయాన్ని ఇప్పుడు పూర్తిగా తోసివేస్తున్నారు. విమానం ఆకాశంలో ముక్కలుగా చీలిపోవడం తాము కళ్ళారా చూసినట్టు కొందరు చెప్పారు

ఇది ఇలా ఉండగా 124 మంది మృతదేహాలను విమాన శిథిలాలలోనుండి వైటికి తీసుకురావడం పూర్తయిన తర్వాత ప్రమాద కారణాలనుగురించి అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

గత శుక్రవారంనాడు టోక్యో విమానాశ్రయంలో 64 మంది మృతికి కారణమైన కెనడియన్ విమాన ప్రమాదం కారణాలపై దర్యాప్తునకు ఏర్పాట్లు పూర్తయినాయి.

సెక్యులర్ వ్యవస్థ పరిరక్షణకు యూనివర్శిటీల దీక్ష

ప్రధాన న్యాయమూర్తి గజేంద్రగడ్కర్ ఉద్బోధ

ఉమ్మూ మార్చి 7 (పి టి ఐ)

మన రాజ్యాంగంలో పేర్కొన్న మతాతీత వ్యవస్థను సాంఘిక ఆర్థిక వ్యాయాన్ని విశ్వవిద్యాలయాలు పరిరక్షించాలని భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. బి. గజేంద్రగాడ్కర్ ఉద్ఘాటించారు.

కాశ్మీర్ విశ్వవిద్యాలయ ఉమ్మూ విభాగ వార్షికోత్సవ సభలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగాఉద్ఘాటించారు

జాతీయ ప్రాముఖ్యతల విషయం ఉన్నప్పుడు మాతృభాషాసంబంధమైన అంశాలకు ప్రాధాన్యం ఇవ్వకూడదని ఆయన అన్నారు

రాజ్యాంగంలోని ఈ అంశాల పరిరక్షణకు విద్యార్థులు జాగ్రత్తగా పరిస్థితి కనిపెట్టి ఉండాలని శ్రీ గజేంద్రగడ్కర్ ఉద్బోధించారు

సుమారు 400 మంది పట్టభద్రులకు గవర్నర్ జాక్ కరన్‌సింగ్ పట్టాలు ప్రదానం చేశారు

హోం మంత్రి వివరణ

(1 వ పేజీ తరువాయి)

వరకు ప్రచారంచేయగల శక్తిగలది. దానితో పోలిస్తున్నదీ తెలుసుకోవడానికి తగిన పాయింటరాం లభించలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:– ట్రాన్స్‌మిటరు, తత్సంబంధ వస్తువులు ఏమైనాయి

మంత్రి:– అన్నీటినీ ప్రభుత్వం స్వాధీనపరచుకున్నది.

డాక్టర్ టి.వి.ఎస్. చలపతిరావు:– నిర్బంధితుడు పెద్ద దొంగరవాణాదారుడని తెలుస్తున్నది. ఇంకా అరికిన తరువాత అతనికి ఇండియాలో ఉండవ్యవధ: భావ్యమేనా?

మంత్రి:– అతను భారతీయుడు.

డాక్టర్ చలపతిరావు:– ఆ వ్యక్తి దగ్గర ఇన్ని వస్తువులు పట్టుబడినప్పుడు అతనినింకా భారత దేశంలో స్వతంత్రాన్ని పొందుడుగా ఉండ నివ్వడమా? రక్షణ నిబంధనల నువయోగించవలసిన

ముఖ్యమంత్రి:– పోలీసులు ఆ వ్యక్తి మీద కేసుపెట్టారు. నేరము రుజువు చేయడానికి తగిన ఆధారాలు లభించలేదు.

శ్రీ పిల్లలమర్రి:– భారత–పాక్ పరిస్థితి తీవ్ర స్థాయిలో ఉన్నప్పుడు ఈ సంఘటన జరిగింది. కాని నిందితునికి విధించిన శిక్ష 2 వేల రూపాయల జరిమానా ఆ వ్యక్తిని రక్షణ నిబంధనలక్రింద ఎందుకు అరెస్టు చేయలేదు.

మంత్రి:– నిందితుని వెంటనే అరెస్టు చేయడం జరిగింది.

ముఖ్యమంత్రి:– గౌరవ సభ్యులు ఈ విషయాన్ని ఇంతగా శోధించవలసిన అవసరం లేదని నా అభిప్రాయం ఆ వస్తువులు తప్పనే దాన్ని రుజువు చేసే ఇతర సాక్ష్యాధారాలేమీ లభించలేదు.

ఏమైనా అంత తీవ్రమైన వ్యవహారం ముందులో సంలేదని మాత్రం చెప్పగలను

శ్రీ పిల్లలమర్రి:– పట్టుబడిన వస్తువులలో శక్తివంతమైన కెమెరా ఒకటి ఉంది. ఇలాంటి నిందితులలో 2వేలు విధించడం మామూలా?

మంత్రి:– ఇదివరకు చెప్పిన దానికంటే ఇంకా చెప్పవలసిన దేంలేదు.

శ్రీ పిల్లలమర్రి:– నిందితుని రక్షణ నిబంధనలక్రింద ఎందుకు అరెస్టుచేయలేదు

ముఖ్యమంత్రి:– ఏ విషయాని కావిషయాన్ని సముచితమైన దృష్టితో చూసే అధికారం ప్రభుత్వానికి కలదని మీరు గ్రహించాలి. ఆ వ్యక్తిని స్వేచ్ఛగా తిరుగనివ్వడం ప్రమాదకరమనుకుంటే తప్పకుండా చర్య గైకొంటాం. ఏవో కొన్ని వస్తువులు పట్టుబడినంత మాత్రాన అభిప్రాయాలేర్పరచుకోవడం భావ్యంకాదు.

ఈ సందర్భంలో సభాధ్యక్షుడు వహిస్తున్న డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవనాయక్ తరువాత ప్రశ్న తీసుకున్నారు

అంతర్ దృష్టిలేని విజ్ఞాన సముపార్జన ప్రయోజనరహితం

ప్రశాంతి విద్వన్మహాసభ రెండవరోజు సమావేశంలో శ్రీ సత్యసాయిబాబా ఉద్బోధ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7

ప్రశాంతి విద్వన్మహాసభ రెండవ రోజు సమావేశం బ్రహ్మశ్రీ రేమిళ్ళ సూర్య ప్రకాశశాస్త్రి వేదమంత్ర పఠన వ్యాఖ్యానాలతో ప్రారంభమైనది. సుమారు 60 వేల మంది పాల్గొన్న నేటి మహాసభకు లా కమిషన్ చైర్మన్ శ్రీ ప్రతిపాటి సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు.

శ్రీ సత్యసాయిబాబా సుమారు గంట సేపు వక్తృతగా ప్రసంగిస్తూ చిన్న చిన్న కథల ద్వారా మానవజీవిత లక్ష్యాన్ని, తత్వాన్వేషణామార్గాన్ని గురించి ఉద్బోధించారు.

ఇనుము మట్టితో చేరినప్పుడు తుప్పు పడుతుంది. కాని అగ్నితో చేరి శుద్ధమవుతుంది. అలాగే సంగమం ద్వారా మాలిన్యం కాని శుద్ధి కాని కలుగుతాయి మానవ జీవితలక్ష్యమైన పరమాత్మసన్నిధిని జ్ఞప్తిని చేసుకోవడానికి సత్సంగం కావలంటి ది ఆజ్ఞావాంఛలను పోగొట్టి ప్రజ్ఞాన ప్రకాశాలను పొందడానికి సత్సంగం తోడ్పడుతుందని స్వామి అన్నారు.

రావణాసురుడు అన్ని శాస్త్రాలూ చదువుకున్న వాడే అయినప్పటికీ అజ్ఞానాహంకారం, సంపదలు పాపాల వల్ల భ్రమపడ్డాడు. కర్మను బట్టి అనుభవం చదువు విద్యనిచ్చేదిగా కావాలి. ప్రజ్ఞానమనే పుష్పానికి బుద్ధి వికాసం పరిమళం కావాలి. ఆ పరిమళమనే మధురస భరితమై ఉండాలి అని బాబా అన్నారు మానవుడు అమృతపుత్రుడు. ఇంతటి కారణమున్నదుర్లభం అన్నారు. అన్నిసార్థకాన్నిచ్చే పాటుపడాలి దేహం కేవలం సాధనం. జీవుడనే పరమాత్మునికి గృహం మ్యాక్సు ప్రిన్సిపాల్ బదిలీ యైనప్పుడు తన అధికారం కింద అనుభవంలోనున్న నిధాన్నివదలి నిర్మమత్వంతో మరొకచోటికి వెళ్ళిపోతాడు. అట్లేశరీర విషయంలో కూడా నిర్మమత్వాన్ని నిరహంకారాన్ని అలవరచుకోవాలి. దేహాన్ని పరమాత్మగృహంగా భావిస్తే పరిశుద్ధమవుతుంది. నాది అని అభిమానముద్ర వేసుకుంటే అశాంతికి సంకుచితానికి దారితీస్తుంది. దేహాన్ని తెప్పుగా ఉపయోగించుకోవాలి. సంసార సాగరం అనాన్ని పడవలోకి ప్రవేశించనిస్తే విపత్తు మేగతి అని బాబా పోతా వారణంగా వివరించారు.

దృశ్యప్రపంచమే సత్యం అనుకోవడం పరిశీలించి చూస్తే కనిపించే ప్రకృతి భవనానికి కనిపించని పరతత్వమనే పునాదులు ఆధారమని బాబా అన్నారు. ఆనందమనేది వస్తువాహనాలవల్ల పొందేది కాదని ఇంద్రియ నిగ్రహంవల్ల ఆనందానుభూతి కలుగుతుందని. బయట ఎక్కడో వెదకడం కాక ఉపాదులపై భ్రాంతినివదలి నిజ నిదానతలతో ఏకాత్మభావం పెంపొందించుకొని ప్రజ్ఞానాన్ని అర్థించాలని అదే ఆనందప్రాప్తికి మార్గమని బాబా అన్నారు.

"బ్రహ్మసత్యం జగన్మిథ్య". "సర్వం విష్ణు మయంజగత్" అనే వాక్యాలను వివరిస్తూ రెంటికి పరస్పర వైరుధ్యమేం లేదని రెండు సినిమాలను సినిమా తెరపై వచ్చిపోయే బొమ్మలు శాశ్వతమైనవి కాకుండా కేవలం తెర మాత్రమే ఎట్లా శాశ్వతమైనదో, అలే జగత్తు మిథ్య కేవలం బ్రహ్మ మాత్రమే సత్యమని బొమ్మలు తెరపైనున్నప్పుడు తెర ప్రత్యేకంగా కనిపించకుండా తెర బొమ్మలు ఏకరూపమై ఉన్నాయి కాబట్టి సర్వం విష్ణుమయం జగత్ అని స్వామి వివరించారు.

విజ్ఞానశాస్త్రం అభివృద్ధి చేయడుతున్నది మానవుడు లక్షలాది మైళ్లు అంతరిక్షయానం చేస్తున్నాడు. గ్రహాలను చేరడానికి యత్నిస్తున్నాడు. కాని హృదయాంతరాళంలోకి అరఅంగుళంకూడా వెళ్ళడంలేదు. నలభీమపాకాలు ఎంతకష్టే మాత్రంఏంలాభం? పాకశాస్త్రకళాయి లేనప్పుడు పదార్థమంతా విషమయం కావలసిందే కదా! హృదయమే ఆ పాత్ర ఆ పాత్రకు నిత్యం ఏర్పాటుచేసే కళాయి అవసరం

భౌతిక సంపద పెంచుకుంటే ఎవరికోసం? శరీరంలో రక్తం నిలిచేదుంటే ఎట్లాఅపారమైన ధనంకూడా అట్లే చేలామడిలో ఉంటాయి. దాన ధర్మ యజ్ఞాల ద్వారా నిధినియోగం కావాలి అలా పరమాత్మమయం అయినప్పుడు ఈర్ష్యాద్వేషాలెందుకు? పరస్పర సహకారం ద్వారా విశ్వకళ్యాణాన్ని పొందించడానికి పూనుకోవాలి అని బాబా ఉద్బోధించారు

దృష్టిదోషం, శ్రవణ మనన నిదిధ్యాసాదోషాలు పూర్తిగా పరిత్యాజ్యములని కోపం, కోపం అంటూ పుట్టిన మానవుడు పోపం, పోపం అంటూ దాపగలుగుతాడని, అమృతమైన అత్మతత్వాన్ని గ్రహించడానికి దోపంహితులు కావాలని బాబా వివరించారు.

కర్ణ ఉపాసన జ్ఞానసమాధి ద్వారా దర్శనాన్ని నిత్య జీవితంలో ఆచరిస్తూ ఈశ్వర సాన్నిహిత్యానికి పరిశ్రమించాలని, ఆచరణ ద్వారానే అంతః శుద్ధి కలుగుతుందని ప్రతిరోజు కనీసం ఒక గంటైనా నిశ్చలతతో నామస్మరణ చేయడం విధిగా పెట్టుకోవాలని స్వామి ఉపదేశించారు.

జనవాణి

లెవీ వసూళ్ళలో అక్రమాలు

ఆర్యా

ఈ ప్రాంతంలో ఒక సహకారసంఘం వారు రైతుల 'లెవీ వసూలు చేస్తున్నారు వసూళ్ళలో అనేక అక్రమాలు జరుగుతున్నాయి ఒక క్వింటల్ 'లెవీ' ఇచ్చేవారు యీ సహకార సంఘానికి అదనంగా మరికొన్ని కిలోల కొన్ని ఇచ్చుకోవలసి వస్తోంది ఈ విధంగా అదనంగా వసూలు చేసిన ధాన్యాలకు రసీదు ఇవ్వడం లేదు. 104 కిలోల కొన్నిటి తీసుకుని వంద కిలోలకు రసీదు ఇస్తున్నారు ప్రభుత్వం వెంటనే దర్యాప్తుగా దర్యాప్తు జరిపించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

కె. పరమానందరావు

ధారూర్

* * * *

మెట్టుగడ్డలో నీటికొరత

ఆర్యా,

సికింద్రాబాదులోని అలుగడ్డ బావి, మెట్టుగడ్డ, కొత్తి బస్తీలకు బావి నీరు సరఫరాచేస్తున్నారు. అయితే ఉదయం ఒకగంట సాయంత్రం ఒకగంటమాత్రమే సరఫరా చేస్తున్నారు.

అక్కడ నివసించే ప్రజలకు ఈ నీరు సరిపోవడం లేదు. నీరు ఉప్పుగా ఉంటున్నాయి. త్రాగడానికి వనికిరావు కాబట్టి అక్కడికి కూడా గండిపేట నీరు సరఫరాచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము అక్కడ నివసించే ప్రజలకు నీరు సరిపోయేవిధంగా సాయంత్రం 2 గంటలు విడు మున్సిపాలిటీ మోటార్ల ద్వారా నీరు సరఫరాచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

జి, నారాయణ,
బి లక్ష్మణ్ రావు.

సికింద్రాబాద్.

* * *

రామకృష్ణా పురంగని కార్మికుల ఇబ్బందులు

ఆర్యా

రామకృష్ణా పురంలోగ్లూలో కార్మికులు 2 వేలమంది పనిచేస్త

బట్టల మిల్లు కార్మికుల పట్ల ప్రభుత్వ అలక్ష్యం

యాజమాన్య వైఖరి ప్రతిఘటనకు

హింద్ మజ్దూర్ సభ విజ్ఞప్తి

మద్రాస్, మార్చి 6 (పి టి ఐ)

బట్టల మిల్లులు సిబ్బందిని తగ్గించడం, సిబ్బంది జీతాలు తగ్గించడం, మిల్లులను కొనసాగించడానికి నిర్వహణాధికారులకు కావలసిన పెట్టుబడి కొరవడిందనే పేరుతో దేశంలో కొన్ని మిల్లులను మూసివేయడం మొదలైన చర్యలపట్ల ఆక్కడ జరుగుతున్న హిందీ మజ్దూర్ సభ సదమూడవ వార్షిక సమావేశంలో ఆందోళనను వ్యక్తపరిస్తూ తీర్మానించారు.

గత 25 సంవత్సరాల నుండి అవుపరిశ్రమ విశేషంగా లాభాలు ఆర్జిస్తూండగా, ప్రస్తుతం ఏ బట్టల మిల్లు పనిచేయకపోయినా యాజమాన్యం నష్టాన్ని యేడుర్కొనవలసి వచ్చిందంటే ఈ పార్శ్వత అట్టి సంస్థను నిర్వహించే పాలకవర్గానిదేనని ఈ తీర్మానంలో స్పష్టీకరించారు.

మిల్లుల మూసివేత, వేతనాలలో కోత సిబ్బంది తగ్గింపు మొదలైన చర్యలను కార్మికులు నిరసనతోనూ ప్రతిఘటించాలని ఈ సమావేశంలో ఉద్బోధించారు.

"క్రమేపీ తీవ్రతరమౌతున్న ఉద్రిక్త పరిస్థితిపట్ల కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు చూపుతున్న ఉదాసీనతకు, నిర్లక్ష్యానికు" ఆందోళనను వ్యక్తం చేస్తూ "మూసివేస్తామని బెదరించే మిల్లులను కార్మికుల హక్కులకు ప్రయోజనాలకు నష్టంకలుగని పద్ధతిలో స్వాధీనం చేసుకోవాలని" ఈసమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈవిధంగా పీలుకాని పక్షంలో, కార్మికులకు పనిదినాలనష్టం వాటిల్లని పద్ధతులలో మిల్లులు సక్రమంగా కొనసాగటానికి సముచితమైన ఏర్పాట్లు చేయాలని ఈసమావేశం ప్రభుత్వాన్ని అభ్యర్థించింది మిల్లులకు కావలసిన కొనుగోళ్లు ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ ద్వారాగాని లేక ప్రత్యేకసంస్థ ద్వారాగాని జరుపుకొనడానికి వీలుగా అర్థమైన కార్యక్రమాలు రూపొందించాలని సూచించింది

బోనస్ చట్టమును వెంటనే అమలు పరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఈ సమావేశంలో మరొక తీర్మానం ఆమోదించారు ప్రభుత్వ యాజమాన్య రంగంలోని పారిశ్రామిక సంస్థలలోను ప్రైవేటు రంగంలోని సంస్థలలోను పని చేసే కార్మికులందరికీ బోనసు చట్టం వర్తించేవిధంగా చట్టానికి అవసరమైన సవరణలు కూడా రూపొందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గోవాలో విద్యారంగంలో గణనీయమైన కృషి

న్యూఢిల్లీ, మార్చి-6 (యుఎన్ఐ)

పోర్చుగీసు పాలనముండి విముక్తి పొందిన తరువాత గోవా ఉన్నత విద్యారంగంలో గణనీయమైన పురోభివృద్ధి పొందించిన ది.

ప్రస్తుతం గోవాలో ఆరు కళాశాలలు ఉన్నాయి. వాటిలో ఆర్ట్సుసైన్స్ కళాశాలలు ఒక మెడికల్ కాలేజి ఒక పశువైద్యవిద్య కళాశాల మొత్తం ఆరు కళాశాలలు. గోవా 1961లో పోర్చుగీసు పరిపాలనముండి విముక్తి పొందిన తరువాతనే వెలుగొచ్చబడినది. అంతకు పూర్వం ఇక్కడ ఒక కళాశాలకూడా లేదు.

పైన పేర్కొన్న ఆరు కళాశాలలు గాక అదనంగా ఒక పాలిటెక్నిక్ ఒక మెడికల్ హైస్కూల్ కూడా ఉన్నాయి.

నాల్గవ ప్రణాళికలో 24 లక్షల టన్నుల ఎరువు ఉత్పత్తికి చర్యలు

న్యూఢిల్లి, మార్చి 6 (యు.ఎన్.ఐ)

వాలుగవ ప్రణాళికలో 24 లక్షల టన్నుల నత్రజని ఎరువులను ఉత్పత్తి చేయడానికి వాలుగు వాలుగు కొత్త ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు గైకొంటున్నది.

ప్రస్తుతం ఉన్న ఎరువుల ఫ్యాక్టరీలలో 4,76 6560 టన్నులు ఉత్పత్తి అవుతుంది.

వాలుగవ ప్రణాళికలో పది లక్షల టన్నుల ఫాస్ఫేట్ ఎరువులను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది.

హరిజనుల ఆర్థిక అభ్యున్నతికై కృషి

దళితజాతుల లీగ్ సభలో

మంత్రి రాఘవులు విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 6 (ఎన్ఎస్ఎస్)

హరిజన నాయకత్వాన్ని పాధించడానికి హరిజనులలో ఐక్యతను పెంపొందించడానికి (హరిజన) కార్యకర్తలను సమీకరించవలసిన అవసరం ఎంతైనా వున్నదని రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ టి వి రాఘవులు నిన్న ఇక్కడ పేర్కొనారు. నిన్న జరిగిన భారతీయ దళిత జాతుల లీగు (తెలంగాణా పాంతం) కార్యవర్గ సమావేశంలో మంత్రి శ్రీ రాఘవులు ప్రసంగిస్తూ ఈ విషయాన్ని తెలిపారు హరిజనుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచు కొనడానికి వారిలో పరస్పర సహకార దృక్పథం పెంపొందేట్టు చూడవలసిందని ఆయన కార్యకర్తలకు విజ్ఞప్తిచేశారు. సహకార పద్ధతులలో అము పరిశ్రమలు ఏర్పాటు చేసుకొనవలసినదని మంత్రి హరిజనులను కోరారు.

విదేశాలలో ఆర్థిక పారిశ్రామిక రంగాలలో అభ్యున్నతి సాధించడానికై జరిగిన కృషిని హరిజనుల అభ్యున్నతి కొరకు మహాత్మా గాంధి చేసిన కృషిని మంత్రి శ్రీ రాఘవులు ప్రస్తావించి అయన పేదానిరతికి జోహారులర్పించారు మాపేళానికి శ్రీ కె హెచ్. కృష్ణమూర్తి అధ్యక్షత వహించి హైదరాబాదు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా ఎన్నికైన శ్రీ ఎం. రాజును పుష్పమాలాలంకృతుని చేసారు. తర్వాత దళిత జాతుల లీగు కార్యవర్గ సభ్యులు ఆయనకు పూలమాలలు వేసారు.

సమావేశంలో శ్రీ యు తులు వి రామారావు (ఎం.ఎల్.ఎ.) కంకరి దేవ్ మాజీ మంత్రి బి యం. చందర్ శ్రీ బి. రాజారాం (ఎం.ఎల్.ఎ.) శ్రీ యం. రాజేశ్వరరావు డాక్టర్ ఎ ఆర్. వీరాస్వామి ప్రసంగించారు.

శ్రీ కృష్ణమూర్తి రాష్ట్రమంత్రి శ్రీ టి వి. రాఘవులుకు అతిథులకు స్వాగతం చెప్పారు. కేంద్ర మంత్రివర్గంలో శ్రీ జగజీవనరామ్‌కు రాష్ట్రమంత్రివర్గంలో శ్రీ టి.వి. రాఘవులకు ప్రాతినిధ్యం కల్పించినందుకు శ్రీ రాజారాం సంజీవయ్యను కేంద్రంలో పరిశ్రమల మంత్రిగా నియమించినందుకు హర్షాన్ని ప్రకటిస్తూ ప్రధాని శ్రీమతిఇందిరాగాంధీకి రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పాకిస్తాన్‌లో అయూబ్ పట్ల పెద్దగా వ్యతిరేకత లేదట

న్యూఢిల్లి, మార్చి 6 (యు.ఎన్.ఐ)

అయితకు కనిపించినంతగా అయూబ్ ఖాన్ పట్ల పాకిస్తాన్‌లో వ్యతిరేకత లేదని ఇటీవల పాకిస్తాన్‌లో పర్యటించి వచ్చిన యు.ఎన్.ఐ ప్రత్యేక ప్రతినిధి శ్రీకుల్ దీప్ నాయర్ ప్రస్తావించారు.

పాకిస్తాన్ అధికార పక్షంలో అయూబ్ ఖుట్టోల నాయకత్వపు పేర్పేరుగా రెండు వర్గాలు పర్యవసాయనే మాటవాస్తవం కాదని అయన అన్నారు.

అయూబ్, ఖుట్టోల వైఖరులలో భేదంలేదని ఒక పాకిస్తాన్ పత్రికా ప్రతినిధి చెప్పారు.

ఇండియాతో సంఘర్షణకు తలపడాలనే భావం పైనిర్ణాధికారులలో ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ, కాశ్మీర్‌ను కలిపివేయడానికి ప్రజలను రెచ్చగొట్టడం, అయూబ్ ఖానే పదోఒకటి చేయాలని లోగడ నిర్ణయించుకున్నట్టు కనిపించింది. పాకిస్తానీయులను ఆ విధంగా రెచ్చగొట్టి ఉండని పక్షంలో ఇతర సమస్యల పరిష్కారానికి రావల్పిండి సమావేశంలో అయూబ్ ఖాన్ అంగీకరించి ఉండేవారు.

కాశ్మీర్ విషయంలో కొంతమేర కైనా తమ వైఖరిని అంగీకరించాలని పాకిస్తాన్ ప్రతినిధివర్గం భారత ప్రతినిధులను వాస్తవంగా అభ్యర్థించినట్టు తెలుస్తున్నది. కాశ్మీర్ వివాదాన్ని పరిష్కారానికి కనీసం ప్రయత్నించనన్నా యత్నించాలని ఆ ప్రతినిధివర్గంమారింది కానిపక్షంలో ఇతర విషయాలపై అంగీకారానికి రావడం తమకు కష్టమనివారు భావించారు.

తాష్కెంట్ ఒప్పందం కుదురుచుకొనాక అయూబ్‌పట వ్యక్తమైన వ్యతిరేకత ఇప్పుడు లేదని శ్రీ కుల్ దీప్ నాయర్ ప్రస్తావించారు

రెండు భాషలలో విద్యాబోధన

న్యాయశాఖామంత్రి సూచన

వరంగల్ మార్చి 6 (పిటిఐ)

విద్యాసంస్థలలో విద్యార్థుల మాతృభాష బోధనాభాషగాక అదనంగా ఒకటి రెండు భాషలనయినా బోధించాలని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు సూచించారు.

విద్యాసంస్థలలో ప్రధాన బోధనాభాష మాతృమాత అదనంగా మరొక భాషలో కూడా బోధన సాగించాలని ఈ విధంగా అభ్యసించిన భాషలు విద్యార్థుల భావిజీవితంలో ఎంతో ఉపయోగకరంగా ఉండగలవని అయన అన్నారు.

ఇక్కడ ఒకపాఠశాల వార్షికోత్సవంలో ప్రసంగిస్తూ శ్రీ పి.వి. నరసింహారావు పైవిధంగా చెప్పారు.

ప్రభుత్వ సిబ్బంది ఉద్యమానికి ఎ. పి. టి. యు. సి. మద్దతు

హైదరాబాద్, మార్చి 6 (పిటిఐ)

కరువు భత్యం పెంచాలనే తమ కోర్కెను ప్రభుత్వం అంగీకరించనందుకు నిరసనగా యీ నెల చివరి వారంలో ఒక రోజు పని నిలిపివేయాలనే ప్రభుత్వోద్యోగుల నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ స్టేట్ యూనియన్ కాంట్రాక్ట్ పార్టీగా బలపరచినది

పని నిలిపివేస్తున్న రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల పట్ల సానుభూతిగా యీ నెల 28వ తేదీన ప్రదర్శనలు బహిరంగ సభలు జరుపవలసినదిగా కేంద్రప్రభుత్వోద్యోగుల సంఘాల సమాఖ్య కూడా రాష్ట్రంలోని తమ శాఖలను కోరగలదనే శాసిస్తున్నదని ఎపి. టి యు సి ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణ రెడ్డి అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు యీ నెల 26వ తేదీన పని నిలిపివేయాలని మొదట నిర్ణయించారు ఐతే ఇప్పుడు 28వ తేదీన యీ చర్య గైకొనాలని నిర్ణయించారు

ఈ నెల 28వ తేదీన పని నిలిపివేత ఉద్యోగులు తమకోర్కెలసాధనకై మరింత పట్టుదలగా పోరాడేందుకు సిద్ధమనే సూచనే కనిపించిందని ఆయన అన్నారు

రక్షణ నిబంధనల క్రింద డిటెన్షన్‌లో ఉన్న ఎ.పి టి యు.సి. కార్యవర్గ సభ్యులకు పరిడుగురిని వెంటనే విడుదలచేయాలని శ్రీ రెడ్డి కోరారు.

కనీస వేతనాలచట్టం క్రిందకు నల్గే 18పరిశ్రమలలోని కార్మికులకు, ప్రస్తుతం అంలవిస్తున్న వేతనాలలో 25 శాతానికి సమానంగా ఉండే విధంగా కరువు భత్యం పెంచాలని శ్రీ రెడ్డి కోరారు.

ఈ పరిశ్రమలలోని అనేక వేలమంది కార్మికులకు రోజుకు 2 రూపాయల కన్నా తక్కువ మొత్తం లభిస్తున్నదని ఆయన చెప్పారు.

దరల మానీ కమిటీ నివేదిక ప్రచురించాలనికూడా ఆయన కోరారు.

ప్రభుత్వం గుర్తించిన ట్రేడ్ యూనియన్లపై ఐ.ఎన్.టి.యు.సి. వర్గాలు గూండా చర్యలకుపాల్పడుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ వర్గాలపై గట్టి చర్య తీసుకోవలసినదిగా ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రవీంద్ర భారతిలో సోవియెట్ బృంద నృత్య ప్రదర్శనలు

హైదరాబాద్, మార్చి6(ఎ ఎన్. ఎస్)

సోవియట్ కళాకారుల బృందం (బ్యాలే బృందం) సభ్యులు 27 మంది ఈ నెల 7 8 తేదీలలో రెండు రోజుల పాటు రవీంద్ర భారతిలో సాంస్కృతిక ప్రదర్శనాలు ఇస్తారు. ఈ బృందంలో ఉన్నత నృత్య సంగీత కళాకారులు దర్శకులు వున్నారు వీరు సోవియట్ యూనియన్‌లోని తశ్కిస్తాన్ మాస్కో లెనిన్ గ్రాడ్ రీగా మొదలైన ప్రాంతాలకు చెందినవారు.

సోవియట్ కళాకారుల బృందం సభ్యులు ఈ ఉదయం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆహ్వానంపై భారతదేశంలోని వివిధ ప్రాంతాలను సందర్శించే అవకాశం లభించినందుకు తాము సంతోషిస్తున్నామన్నారు. సాంస్కృతిక బృందాల పరస్పర పర్యటన వల్ల ఉభయ దేశాల మైత్రి పటిష్టం కావడం మరింత ఇనుమడించడానికి వీలేర్పడగలదన్నారు.

అంతకుముందు రాష్ట్రసమాచారశాఖ డైరెక్టర్ శ్రీ టి. రామచంద్రరావు సోవియట్ కళాకారులను పత్రికా ప్రతినిధులకు పరిచయం చేసారు

విశాఖలో వచ్చేనెల ఎ. పి. టి. యు. సి. మహాసభ ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 6 (ఎన్ఎస్ఎస్)

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వార్షిక మహాసభ వచ్చేనెల ప్రారంభంలో విశాఖపట్నంలో జరుగుతుందని ఎ. పి. టి. యు. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ యన్.సత్యనారాయణ రెడ్డి ప్రకటించారు. రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కార్యదర్శులు కోశాధికారి శ్రీయుతులు కె. యల్. నరసింహం ఎస్ సీతారామయ్య బాలాజీదాస్ వి హనుమంతరావు, ముగ్గురు కార్యనిర్వాహకవర్గ సభ్యులు దేశరక్షణ నిబంధనలక్రింద నిర్బంధంలో వున్నట్టు పేర్కొన్నారు. కనీసం వార్షిక మహాసభలులాంటి ముఖ్యమైన సందర్భాలలోనైనా వారిని విడుదల చేయడం అవసరమని అయన అన్నారు.

సెంట్రల్ రైల్వే ఆఫీసులలో పొదుపు ఉద్యమప్రచారం

సికిందరాబాద్, మార్చి 6

సికిందరాబాదులోని సెంట్రల్ రైల్వేకు చెందిన వివిధ కార్యాలయాలలో జాతీయ పొదుపు పథకం (గ్రూపులు ఏర్పాటుచేయడానికై జరిగిన సమావేశానికి సెంట్రల్ రైల్వే డివిజనల్ మేనేజర్ శ్రీ ఎ ఆర్ ముదర రావు దోహదం చేసారు. రైల్వే ఉద్యోగులలో పొదుపరితనం పెంపొందించడానికై జరిగినకృషిలో ఆయన ప్రముఖపాత్రను నిర్వహించారు. ఈ సందర్భంలో జరిగిన పొదుపు ఉద్యమ ప్రచారాలలో జాతీయపొదుపు శాఖ అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ శ్రీ కె కేశవరావు జాతీయపొదుపు శాఖ జిల్లా అధికారి శ్రీ మన్నెదిరము రామారావు (సికిందరాబాదు) డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ శ్రీ యస్ కృష్ణమూర్తి అసిస్టెంట్ పర్సనల్ ఆఫీసర్లు శ్రీయుతులు ఎస్. సి. పురందరేశ్ వై. ఎస్. రావు తదితర ప్రముఖులు జాతీయ పొదుపు పథకాల ప్రాముఖ్యాన్ని వివరించారు. సెంట్రల్ రైల్వే జనరల్ ఆఫీసు ఆవరణలో వారంరోజులపాటు జరిగిన ఈ సమావేశాలు విజయవంతంగా ఈ క్రింది రైల్వే కార్యాలయాలలో 9 పేరోల్ గ్రూపులు ఏర్పాటైనవి

వాటిపేరు ఇవి-డివిజనల్ పర్సనల్ ఆఫీసు 8 డివిజనల్ ఇంజినీరింగ్ ఆఫీసులు ఉన్నూ వెస్టుబార్డు డివిజనల్ సిగ్నల్ టెలీ కమ్యూనికేషన్ ఆఫీసు డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు ఆఫీసు డివిజనల్ కమ్మర్షియల్ సూపరింటెండెంట్ ఆఫీసు డివిజనల్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ ఆఫీసు డివిజనల్ మెకానికల్ ఇంజనీరు ఆఫీసు.

ఈసమావేశాలకు రైల్వేశాఖలో పనిచేయు పెక్కుమంది ఉద్యోగులు అధికారులు హాజరైనారు ఉద్యోగులలో చాలామంది పి.టి.డి అకౌంట్లను ప్రారంభించడమేకాక పేరోల్ పేవింగ్సు గ్రూపులలో పథ్యులుగా చేరారు. జాతీయ పొదుపువిధానం అయుపడం కావడానికి తోడ్పడిన రైల్వే అధికారులకు సిబ్బందికి శ్రీ మన్నెదిరము రామారావు కృతజ్ఞతలు తెలిపారు.

హాకీ ఛాంపియన్ షిప్స్:

క్వార్టర్ ఫైనల్స్‌లో గుజరాత్‌పై రైల్వే జట్టు విజయం

పూనా మార్చి 6 యుఎన్ఐ

నేషనల్ హాకీ ఛాంపియన్ షిప్ పోటీ క్వార్టర్ ఫైనల్స్‌లో గుజరాత్ జట్టుపై రైల్వే జట్టు నేడు గెలుపొందింది ఇక సెమీ ఫైనల్స్‌లో మధ్యప్రదేశ్ జట్టుతో రైల్వే జట్టు ఆడుతుంది.

గుజరాత్ జట్టు రెండు గోల్ లు చేయగా, రైల్వే జట్టు నాలుగుగోలులు చేసింది.

భోపాల్ జట్టుపై ఉత్తరప్రదేశ్ విజయం సాధించింది.

రైల్వే జట్టుపై విజయం సాధించలేక పోయినప్పటికి గుజరాత్ జట్టు బాగా ఆడడంవల్ల చేటి పోటీ రక్తి కట్టింది

బ్యాడ్మింటన్

కలకత్తా, మార్చి 6 బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్స్‌లోదీపూ ఘోష్ డై ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ లో విజయం సాధించారు.

పంజాబీ సూబాపై ఢాకే నిరాహారదీక్ష

న్యూఢిల్లి, మార్చి 6 (యుఎన్ఐ)

పంజాబీ సూబా ఏర్పాటు చేయాలనే కోరికను వ్యక్తపరిస్తూ స్వామి విద్యానంద ఢిల్లీలో మార్చి 15వ తేదీ నుండి అమరణ నిరాహారదీక్షను ప్రారంభిస్తానే వర్తమానాన్ని పురస్కరించుకొని అఖిల భారత హిందూ జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్ జి. ధాకె పాకిస్థానా సూచనగా 3 రోజులు నిరాహారదీక్షను పాటించదలచినట్టు నేడు ఇక్కడ చెప్పారు

అమెరికా పర్యటనకై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మార్చి 27 వ తేదీ వాడు బయలుదేరే సందర్భంలో తాష్కెంటు ఒప్పందం పట్ల నిరసనగా పాలం విమానాశ్రయం వద్ద తాను పల్లఅండాను ప్రదర్శించదలచినట్టు కూడా శ్రీ ధాకె వెల్లడించారు.

కశ్, కాశ్మీరు ఒప్పందాలు చట్ట విరుద్ధములని ప్రకటించాలని కోరుతూ ఆయన సుప్రీంకోర్టులో రెండు దరఖాస్తులు చేస్తారని తెలుస్తున్నది.

సౌదీఅరేబియాలో ఇస్లామ్‌మహాసభ ఏర్పాటు

కార్టూమ్, మార్చి6 (ఎ పి)

సౌదీఅరేబియాలోని జెద్దామికిపద్ద ఈనెల ఉత్తరార్థంలో ఇస్లామ్ మహాసభను ఏర్పాటు చేయనున్నట్టు సౌదీఅరేబియారాజు ఫైజల్ నిన్న ప్రకటించారు.

క్వాంగ్ ఎన్ గై వద్ద హనోయ్, అమెరికా సేనల మధ్య భీకర పోరాటం

వేయిమంది ఉత్తర వియత్నామ్ సైనికుల మృతి

సైగాన్, మార్చి 6 (ఎ.పి-రాయిటర్)

అమెరికా నౌకాదళ సైనికులతోటి, దక్షిణ వియత్నామ్ సేనలతోటి క్వాంగ్ ఎన్ గాయ్‌సమీపాన ఉత్తర వియత్నామ్ దళాలు నేడు భీకరంగా పోరాటం జరిపాయి.

గత మూడు రోజులుగా జరుగుతున్న ఈ భీకరపోరాటంలో ఉత్తరవియత్నామ్ సైనికులు సుమారు 6 వేల మంది ఉన్నారు.

నిన్న ఉదయం నుండి ఈ పోరాటం మరింత తీవ్రరూపం ధరించింది. ఇరుపక్షాలకూ తీవ్రమైన నష్టంవాటిల్లింది. ఉత్తర వియత్నామ్‌దళంలో 496మంది మరణించినట్టు ధ్రువపడినదని అమెరికా అధికారులు చెప్పారు. అమెరికా నౌకాదళానికి వాటిల్లిన జననష్టం అతి స్వల్పమని. అయితే ఇతర పటాలాలకు పెద్ద మొత్తాన్నే జననష్టంసంభవించినదనీ వారు చెప్పారు.

కమ్యూనిస్టు సైనికుల సంఖ్య వేయి వరకూ ఉండవచ్చని వారు అన్నారు.

ఉత్తర వియత్నామ్ దళాలకు కోటగా తయారైన పరిసర గ్రామానికి అభిముఖంగా అమెరికా తదితర మిత్ర దేశాల సైనికదళాలు పురోగమిస్తున్నాయి.

ఇదిఇలా ఉండగా సైగాన్‌కు దక్షిణ దిశలో అమెరికా పారాట్రూపు దళాలపై వియత్కాంగ్ గెరిల్లాలు దాడులు జరిపారు. అమెరికా దళానికి కొద్దిగా జననష్టం వాటిల్లింది.

ఉత్తర వియత్నామ్‌పై నిన్న దాడి జరిపిన అమెరికా యుద్ధ విమానాలపై తీవ్రతర

ఘనా కొత్తప్రభుత్వం కూలిపోగలదని ఎన్‌క్రూమా విశ్వాసం

డాకార్, మార్చి 8 (రాయిటర్)

ఘనాలో ఏర్పడిన మాతన ప్రభుత్వాన్ని "తగు సమయం రాగానే" ప్రజలు కూల్చివేయగలరని తాను నమ్మే ఎన్‌క్రూమా నేడు ఇక్కడ అన్నారు.

ఘనా అధ్యక్షుడైన ఎన్‌క్రూమా ఇటీవల విదేశీ పర్యటనలో ఉన్న సమయంలో సైనికులు తిరుగుబాటు జరిపి ఆయన ప్రభుత్వాన్ని కూల్చివేసిన విషయం పాఠకులకు విదితమే

ఘనా స్వాతంత్ర్య దిన తొమ్మిదవ వార్షికోత్సవాల సందర్భాన గినీ రేడియోలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు

దేశద్రోహినితోడు హత్యలు దోపిడీ మొదలైన ఉన్నత కార్యాలకు తిరుగుబాటు నాయకులు పాల్పడ్డారని ఎన్‌క్రూమా విమర్శించారు

రాజకీయ కారణాలపై ఘనాలో విప్లవం తాల్చివేసి రక్తం చిందించిన సంఘటన మునెన్నడూ జరగలేదని ఆయన అన్నారు

ఘనా ప్రభుత్వానికి ఆస్ట్రేలియా పరిగణన

కాన్‌బెరా మార్చి 8 (ఎ. పి)

జాతీయ విమాన సమితి అనే పేరుపై ఘనాలో ఇటీవల ఏర్పడిన కొత్త ప్రభుత్వాన్ని తాము గుర్తిస్తున్నట్టు ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పాల్ హాస్ ఇక్కడ నేడు ప్రకటించారు

మిజోజిల్లాలో శాంతి భద్రతలను నెలకొల్పడం ప్రాథమిక కర్తవ్యం

కలకత్తా విలేకరుల గోష్ఠిలో ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటన

కలకత్తా, మార్చి 8 (పిటిఐ)

మిజోజిల్లాలో శాంతి భద్రతలను నెలకొల్పి, పరిస్థితులను సుస్థిరం చేయడం ప్రభుత్వ ప్రాథమిక కర్తవ్యమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ చెప్పారు.

మిజో ప్రజల సమస్యలు కేంద్రప్రభుత్వానికి, అస్సామ్ రాష్ట్రప్రభుత్వానికి తెలుసునని, అయితే పరిస్థితి హఠాత్తుగా ఇలా పరిణమిస్తుందని ప్రభుత్వం ఊహించలేకపోయిందని శ్రీమతి ఇందిరాగాంధీ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

మిజోలు సమస్యపట్ల అస్సామ్ ప్రభుత్వం ప్రదర్శించిన విధానమే ప్రస్తుత పరిణామాలకు కారణమని తాము భావించడం లేదని ప్రధాని అన్నారు.

ఒక్క అస్సామ్‌లోనే కాక ఇతర రాష్ట్రాలలోని కొండప్రాంతాలు కూడా చాలా వెనుకబడి ఉన్నమాట వాస్తవమే

అప్రశాంతులకు తగినంత ధనం కేటాయించక పోవడమన్నది కారణం కాదు దేశంలోని ఇతర ప్రాంతాలతో సమాన స్థాయినందుకోవడానికి కొండ ప్రాంతాలకు ఎక్కువకాలం పడుతుంది అని ఆమె చెప్పారు.

నేరు రెపు గౌహతి వెళ్ళినపుడు మిజో నాయకులనుకలసుకుంటారా అని ప్రశ్నించగా, మిజోలను కలసుకోవాలని తాము అనుకోవడం లేదనీ, అక్కడ ప్రపథమంగా శాంతిభద్రతలను నెలకొల్పి పరిస్థితులను సుస్థిరం చేయవలసి ఉన్నదని ప్రధాని జవాబు చెప్పారు.

మిజోలకు పాకిస్తాన్ ఆయుధాలను సరఫరా చేస్తున్నట్టు పత్రికలలో వార్తలు వెలువడినప్పటికీ, దీనికి తగిన సాక్ష్యాధారం ఇంతవరకు లభించలేదని ప్రధాని మరో ప్రశ్నకు జవాబు చెప్పారు

పాకిస్తాన్‌తో తాము ఏ విధమైన సంబంధం పెట్టుకోబోమని హింసాత్మక చర్యలకు పాల్పడబోమని మిజో నాయకులు పూర్వకంగా వాగ్దానంచేసి ఉన్నారని విలేకరుల గోష్ఠికి హాజరైన కేంద్రప్రభుత్వ అధికారి ఒకరు వివరించారు

బర్మా విప్లవమండలి అధ్యక్షుడు జనరల్ నెవిన్‌ను తాము ఢిల్లీలో కలసుకున్నపుడు, మిజో సమస్యను ఆయనతో ప్రస్తావించామని బర్మా సరిహద్దులలో కూడా మిజోలు ఉన్నకారణంగా ఇది తమకుకూడా సమస్యగా ఉన్నదని జనరల్ నెవిన్ అంగీకరించారని ప్రధాని చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ తూర్పు మండల సేనాని జనరల్ మణిక్ షాతో చర్చలు జరిపారు.

త్వరలో ప్రధాని బర్మా సందర్శించే అవకాశం

కలకత్తా మార్చి 8 (పిటిఐ)

జనరల్ నేవిన్ ఆహ్వానాన్ని పురస్కరించుకుని ఆదిరభవిష్యత్తులోనే బర్మా సందర్శించగలనని భావిస్తున్నట్టు శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో తెలిపారు.

నేపాలో రైలు ప్రమాదానికి విధ్వంసక చర్యలే కారణం

అడిషనల్ కమిషనర్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 8 యుఎన్ఐ

జపాన్యా రైల్వేలో లమ్‌డింగ్-బారర్‌పూర్ మిలర్ గేటు సెక్షన్‌కు చెందిన బాడ్రెనగి సాంబవుహాల్ స్టేషనుల మధ్య 202 డౌన్ ప్యాసింజరు ట్రెయిన్ ఈయేడు ఫిబ్రవరి 4వ తేదీన పట్టాలు తప్పింది. విధ్వంసకుల చర్యకారణాన ఈ సంఘటన జరిగినట్టు, తూర్పు సర్కిల్‌కు చెందిన రైల్వే భద్రతా శాఖ అడిషనల్ కమిషనర్ చెప్పారు

ఈ సంఘటన వలితంగా నలుగురికి కొద్దిపాటి గాయాలు తగిలినాయి.

మే నెలలో మహారాష్ట్రలో ఎ.ఐ.సి.సి సమావేశం

బొంబాయి, మార్చి 8 (యుఎన్ఐ)

ఎ.ఐ.సి.సి సమావేశాలు వచ్చే మే నెల 21వ తేదీనుండి 23వ తేదీవరకూ మహారాష్ట్రలో జరుగుతాయని బొంబాయి పిసిసి అధ్యక్ష పదవిని విరమిస్తున్న శ్రీ అమ్మి నేడు ఇక్కడ పత్రికావిలేకరులతో చెప్పారు. సమావేశం బొంబాయిలో కాని పూనాలో కాని జరుగుతాయి.

బ్రిటన్‌తో ఘనా దౌత్య సంబంధాలు పునఃప్రారంభం

అక్రా మార్చి 8 (రాయిటర్)

బ్రిటన్‌తో మనా మాతన ప్రభుత్వం దౌత్య సంబంధాలను పునః ప్రారంభించినట్టు ఇక్కడ అధికారికంగా ప్రకటించారు

సెంట్రల్ చైనాలో అమెరికా విమానం కూల్చివేత

పెకింగ్ మార్చి 8 (రాయిటర్)

పైలట్ లేకుండా ఎత్తుగా పయనిస్తూ గూఢచర్యాన్ని జరుపుతున్న అమెరికా విమానాన్ని నిన్న సెంట్రల్ చైనాలో కూల్చివేసినట్టు నవచైనా వార్తా సంస్థ ప్రచురించినది

ఈనెల 28 వ తేదీన ప్రభుత్వ సంస్థల కార్మికుల సమ్మె

(ఆం.ప్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8

ప్రభుత్వ యాజమాన్య రంగంలోని పారిశ్రామిక సంస్థల ఇతర సంస్థల సిబ్బంది సమాఖ్యకు చెందిన సంయుక్త కార్యాచరణ సంఘం ప్రభుత్వం వాగ్దానం చేసిన సహాయపు చెల్లింపుల్ని శీఘ్రంగా పూర్వకంగా పరిశీలించి తరువాత దీనిని తిరస్కరించాలని నిర్ణయించింది

నేడు ఇక్కడ ఏర్పాటు చేసిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో శ్రీ మక్తూం మోహియుద్దీన్ (ఎపిటియుసి) గోవిందాచారి (ఎచ్. ఎమ్ ఎస్) శ్రీ నరసింహారెడ్డి (హెచ్ ఎం పి) ఈ విషయం ప్రకటించారు. సంయుక్త కార్యాచరణ సంఘం జాయింటు కన్వీనర్ శ్రీ అమ్లోకరామ్ శ్రీ కయల్ మహేంద్ర కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ప్రభుత్వ యాజమాన్య రంగంలోని పారిశ్రామిక సంస్థలలో పనిచేసే సిబ్బంది వివిధ శాఖలైన ఆర్ టి సి విద్యుచ్ఛక్తి శాఖ, పి డబ్ల్యు. డి, సి.డబ్ల్యు.డి వర్క్‌షాపులలో పనిచేసే 60 వేల మంది సిబ్బందికి నాయకత్వం వహిస్తున్న సంయుక్త కార్యాచరణ సంఘం సిబ్బంది కోరికలను పురస్కరిస్తూ మార్చి 28వ తేదీన ఒక రోజు లాంఛనప్రాయమైన సమ్మెను జరపాలని ఆదేశించింది స్వల్పవేతనాలు పొందుతున్న రాష్ట్రప్రభుత్వ సిబ్బంది ఉపాధ్యాయులతో పాటు ఈ సమ్మెలో పాల్గొని న్యాయబద్ధమైన కోరికపై పోరాడుతామని ఈ సంఘం విజ్ఞప్తి చేసింది. కరువుభత్యం హెచ్చించాలని మద్రాస్, మైసూర్ రాష్ట్రాలలో ప్రభుత్వ సిబ్బందికి ఇస్తున్న కరువుభత్యంతో సమానంగా రాష్ట్రసిబ్బందికి కూడా ఇవ్వాలని వారు కోరారు.

ఎన్.జి.టలు మార్చి 28న ప్రారంభించే "పనిని మానివేసేందుకు ఈ కార్మికులు పాల్గొంటారని సంయుక్త కార్యాచరణ సంఘం ప్రకటించింది ఈ ఉద్దేశంతోనే వివిధ శాఖలకు చెందిన యూనియన్‌లు ప్రభుత్వానికి నోటీసులు జారీచేసినాయి.

ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సంయుక్త కార్యాచరణ సంఘం నాయకుడు చేసిన ప్రకటనలో ఇలా చెప్పారు.

"మద్రాస్, మైసూర్ రాష్ట్ర ప్రభుత్వాలు తమ సిబ్బందికి ఇచ్చే కరువుభత్యం మరొకసారి హెచ్చించినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఖరిమార లేదు. దరల పెరుగుదలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైంది. దీని పర్యవసానంగా జీవన వ్యయప్రమాణ సూచి విస్తారంగా పెరిగిపోయింది సంయుక్త కార్యాచరణ సంఘం ప్రభుత్వ వైఖరిని నిశితంగా విమర్శిస్తూ 1965 వ సంవత్సరం జనవరి 1 వ తేదీ నుండి (వెనుకటి నుండి వర్తించేపద్ధతిపై వెంటనే కేంద్ర ప్రభుత్వ సిబ్బందికి ఇచ్చే కరువుభత్యంతో సమానంగా రాష్ట్ర సిబ్బందికి కూడా ఇవ్వాలని, సిటీఅలవెన్సు మంజూరుచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది"

ఆర్. టి. సి. సిబ్బంది విద్యుచ్ఛక్తి శాఖ కార్మికుల కోరికలపట్ల ఆర్థిక మంత్రి చూపిన వైఖరికి ఈ సంఘం ఆసంతృప్తిని వెల్లడించింది ప్రభుత్వ సిబ్బంది సంఖ్య విషయంలో మంత్రిపై ఆరోపణచేస్తూ ఆయన వెల్లడించిన 4,78 000 సంఖ్యలో, ఆర్. టి. సి. సిబ్బంది ఆటోనడిపే అనర్హ సిబ్బంది కూడా చేరిఉన్నట్టు కార్యాచరణ సంఘం పేర్కొన్నది.

మైసూరు మహారాజాకు అస్వస్థత

మైసూరు మార్చి 6 (యు.ఎన్.ఐ)

మద్రాసు గవర్నర్ శ్రీ జయరామ రాజవడయార్ (మైసూరు మహారాజా) ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నారనీ, ఆయన చాలా నీరసంగా వున్నారని నేడు ఇక్కడ ఒక ప్రకటన వెలువడింది.

స్వంత వైద్యుల సలహాపై ఆయన అన్ని కార్యక్రమాలను రద్దుచేసుకొన్నారు.

గవర్నర్ శ్రీ జయరామరాజవడయార్ కొంతకాలంపాటు మైసూరులో వుండి విశ్రాంతి తీసుకొంటూ వైద్య చికిత్సపొందుతారని ప్రకటన తెలిపింది.

జనరల్ నేవిన్ డెహ్రాడూన్ చేరిక

డెహ్రాడూన్ మార్చి 8 (పిటిఐ)

బర్మా విప్లవమండలి అధ్యక్షుడు జనరల్ నేవిన్ నేటి ఉదయం ప్రత్యేక విమానంలో ఇక్కడికి వచ్చారు. జనరల్ నేవిన్ వెంట ఆయన భార్య, బర్మా విదేశాంగమంత్రి, ఢిల్లీలోని బర్మా రాయబారి కూడా ఉన్నారు.

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors of the Deccan Chronicle Press, 56, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal I.M.E.E. Editor: Gora Sastry.

వివాహాలకోసం కొనడానికి
రమణీయమైన పోట్టు
* కంచి * బనారసి * ప్రింటెడ్ * టాంజాయ్
* పటోలా * సైఅండ్ జై.
చీరలకు
మా వద్దకు విచ్చేయండి:
సంస్థాన్
గద్వాల్ హ్యాండ్‌లూమ్ సెంటర్
సికింద్రాబాద్ ఫోన్. 43068. హైదరాబాద్.
(Visiting)



అత్యధిక బలము
అత్యంత ఎక్కువ సేవ
కిలోమీటర్‌కు అత్యంత తక్కువ ఖర్చు
ఫైర్‌స్టోన్
ట్రాన్స్‌పోర్టు ట్రక్ టైర్
సూపర్-టఫ్
నిర్మించబడింది
* ప్రత్యేకంగా సూపర్-టఫ్ మిశ్రమకర్మాగారంలో నిర్మించబడింది. పేలకొలదీ అత్యధికమైన్ల పదకనుఎక్కువ పొడుగు రీట్రెడ్ చేయించుకొనే బదులుపాయమును సమకూర్చును
* అతి పెద్దవైన అతి మందమగు ట్రెడ్ సమానా గలది అత్యంత ఎక్కువ బాగుడు శక్తిని, దల్లని విధాలంతకు మైన నడకను సమకూర్చును
Firestone
ఫైర్‌స్టోన్ శ్రేష్ఠతకు, నేడు మీ గుర్తు

శుక్రవారం 11-3-66 తేదీన ఉదయం 11 గంటలకు
మార్నింగ్ షో తో విడుదల!



అన్నపూర్ణావారి
అత్యగౌరవం
నిర్మాత ఓ. మధుసూదనరావు B.A. దర్శకుడు కె. విశ్వనాథ్
నవయుగ
దీపక్ హైదరాబాద్ | అజంతా సికిందరాబాద్ | శ్రీనివాస్ వరంగల్
రోజు 4 ఆటలు: 11-00, 3-30, 6-00, 9.30
అడ్వాన్స్ బుకింగు సమయాలు
దీపక్‌లో : ఆటలు 11 గంటల నుంచి 1-00 గంట వరకు
అజంతాలో : " 10 గంటల నుంచి 1-00 గంట వరకు
4 గంటల నుంచి రా॥7-00 గం. వరకు

ఆఫీసుకోసం ఇల్లు కావలెను

ఒక షెడ్యూల్డు బ్యాంకుకు త్వరలో తమ బ్రాంచి నొకదానిని ప్రారంభించడంకోసం సికిందరాబాద్ మారేడుపల్లిలో ముఖ్యంగా ఎంబెంచ్‌మెంట్ రోడ్ పరిసరాలలో సుమారు 2000 చ అ వైశాల్యంగల ఇల్లు ప్రథమదశలో 3 నుంచి 5 సంవత్సరాల కాలానికి లీజుపై కావలెను. భవనం ప్లానును పంపుతూ ఎంతఅద్దె వస్తుందనుకుంటున్నారో తెలుపుతూ బాక్స్ నెం ఎ.బి-6, కేరాఫ్ "ఆంధ్రభూమి" చిరునామాకు వ్రాయండి

శస్త్రచికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు



ఒక వేళ మీరు చిన్న తనములో తేరుగాతిరి గెనను కవయమువాటిన కారణంగా జలహీనతగాను మరియు అనేక విధములుగా సాధారణమైన మందులనుతిమలోనుటవలన రోగము నయము కాక విసుగు చెందిన యెడల ఈ దినమే ప్రఖ్యాతిగాంచిన

డా॥రాయ్ గవర్నమెంట్ రిజిస్టర్డు నెక్స్ స్పెషలిస్టు

వారి విధములైనగు ప్రతిరోగములను నయముచేసిన వారిని కలుసుకొని పోగొట్టుకొన్న శక్తిని ఆరోగ్యమును యౌవనమును కేవలం 24 గంటలలో పొంది తమ జీవితమును సుఖవంతము చేసుకొనుడు

నరములయొక్క బలహీనతకు మందులవలనేకాక విద్యుచ్ఛక్తి యంత్రములవలన కూడా బాగుచేయబడును. దీనివలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు

సంప్రదించు సమయము: ఉ 8 గం॥ నుండి 1 గం॥ సా॥ 4 గం॥ నుండి 9-30

రాయ్ మెడికల్ హాల్
1 వ అంతస్తు సెంట్ మేరీస్ రోడ్ మనోహర్ టాకీసు సమీపమున
సికిందరాబాద్

నేడే చూడండి! నేడే చూడండి!!

(రాష్ట్రపతి మెగ్యతాపత్రాన్ని బహుమతిగాపొందిన చిత్రం)

కమల్-హైదరాబాద్ రాజేశ్వర్-సికిందరాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

ఆకాశవాణి

బుధవారం 9-3-1966

హైదరాబాద్-ఎ

406.4 మీ (740 కిలోసై)

ఉ 6-30 వందేమాతరం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని 7-00 మాతృముత్తాదళి 7-00 తెలుగులో వార్తలు 7-15 లలిత సంగీతం: కె. శాంత 7-30 పయోలిన్; నిలయ విద్వాంసుడు 7-45 ఎమ్. ఆర్. గౌతం: ఖయాల్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 సంకీర్తనం 8-30 కె. ప్రమీల 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ వి వలె 2-01 కన్నడలో తలకు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 అవిభక్త సెన్ ఖాన్ 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 6-30 సాయంత్ర ప్రకటనలు 6-35 లలిత సంగీతం: 6-50 పద్యపఠనము 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) (హైదరాబాద్ కడపలు మాత్రమే) 6-15 ప్రాంతీయవార్తలు 6-25 వస్తుశాంతం 6-30 వ్యావసాయిక విషయాలు (విజయవాడనుండి రిలే) 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష 7-25 ముఖ్య ప్రకటనలు విరామ సంగీతం 7-30 చిత్రసీమ 7-45 బాలచక్రం 7-55 విరామ సంగీతం 8-00 రాయని భాస్కరుడు 8-30 తెలుగు కావ్యాలు మే పరిశీలన 8-45 సుగంధసంగీత: 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-45 ఎమ్. ఆర్. గౌతం 10-00 నవరస 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన నేటి భావన అనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

333.3 మీ 900 కిలోసై

విశాఖపట్నం

384.6 మీ (780 కిలోసై)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

49.42 మీ (6135 కిలోసై) (హైదరాబాద్ మాత్రమే)

ఉ 5-30 హైదరాబాదు ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

49.02 (6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వలె 9-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

42.02 మీ (7140 కిలోసై) (హైదరాబాద్ మాత్రమే)

11-45 కె.ఆర్. సుబ్రహ్మణ్యం 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-00 వాతావరణ సూచన 2-01 అఖిలా శంకర్ 2-30 ప్రసార సమాప్తి

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎవలె 9-30 కె. ప్రమీల 10-30 హైదరాబాద్ ఎవలె 10-35 వాతావరణ సూచన. నేటి భావన. అనగణమన. ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ 6-30 వందేమాతరం, సుప్రభాతం, ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 6-55 మాతృముత్తాదళి 7-00 తెలుగులో వార్తలు 7-15 లలిత సంగీతం (హైదరాబాద్ నుండి రిలే) 7-30 సంగీత శిక్షణ 7-45 క్లారినెట్ నిలయ విద్వాంసుడు 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 ఉన్నతపాఠశాలలకు 12-15 వార్తలు వ్యాఖ్యలు 12-30 కార్మికుల కార్యక్రమము రంగస్థల సంగీతము 1-00 మహిళా సమాజం (హైదరాబాదు నుండి రిలే) 1-30 ఆంగ్లంలో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సా॥ 5-30 సాయం ప్రకటనలు 5-35 లలిత సంగీతం పద్యపఠనము (హైదరాబాద్ నుండి రిలే) 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్యబృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 వస్తుశాంతం (హైదరాబాద్ నుండి రిలే) 6-30 వ్యవసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష (హైదరాబాద్ నుండి రిలే) 7-25 ముఖ్య ప్రకటనలు. విరామ సంగీతం 7-30 కవిరాజు హరిదాసులు సంగీతం 7-45 ఈ వెల పాట 7-45 లలితసంగీతం 8-00 నాటిక (హైదరాబాద్ నుండి రిలే) 8-30 చిత్రతరంగిణి ఫిల్మ్ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-45 అమృతవర్షిణి 10-30 ఆంగ్లంలో వార్తలు 10-35 వాతావరణసూచన. అనగణమన ప్రసార సమాప్తి.